## పశ్చాత్తాప ప్రార్థన

పరమ దయానిధివగు ఓ ఈశ్వరా!
మా పాపములన్నిటికిని
మేము పశ్చాత్తాప డుచున్నాము
అసత్యము,
అపవిత్రమును అగు
మా ప్రతి మాటకును,
పశ్చాత్తాప పడుచున్నాము.
పనికి యుండరాని పలికిన
ప్రతి మాటకును,
చేసి యుండరాని చేసిన
ప్రతి చేతకును,
మేము పశ్చాత్తాప పడుచున్నాము.
స్వార్థముచే ప్రేరేపింపబడిన
ప్రతి పనికిని,
ప్రతి మాటకును
ప్రతి తలంపునకు,
ద్వేషముచే ప్రేరేపింపబడిన
ప్రతి పనికిని,
ప్రతి మాటకును
ప్రతి తలంపునకు,
మేము పశ్చాత్తాప పడుచున్నాము.
ముఖ్యంగా,
కామముతో కూడిన
మా ప్రతి తలంపునకు
కామ ప్రేరితమగు
మా ప్రతి చేతకును
పలికిన ప్రతి అనృతమునకు,
సమస్త కపటవర్తనమునకు,
ఆడి తప్పిన
ప్రతి వాగ్దానమునకు,
సమస్త పరనిందలకు,
పరోక్ష నిందలకు,
మేము పశ్చాత్తాప పడుచున్నాము.
ఇంకనూ, ముఖ్యముగా కూడా,
పరులకు నాశన మొనగూర్చిన
మేము చేసిన ప్రతి పనికిని,
ఇతరులకు బాధ కలుగజేసిన
మేమాడిన ప్రతి మాటకును,
చేసిన ప్రతి చేతకును,
ఇతరులకు బాధ కలుగవలెనని
మేము కోరిన ప్రతి కోర్కెకును,
మిక్కిలి పశ్చాత్తాపపడుచున్నాము.
నీ యొక్క అపార దయతో ఓ ఈశ్వరా!
మేము చేసిన
ఈ పాపమలన్నిటికిని
క్షమింప వేడుకొనుచున్నాము.
తలపులలో కాని
మాటలలో కాని
చేతలలో కాని
నీ ఇచ్ఛానుసారము నడుచుకొన జాలక
నిరంతరము విఫలమగుచున్న
మమ్ములను క్షమింప వేడుకొనుచున్నాము.

Printed and published and owned by Dasika Nirmaladevi printed at Sai Srinivasa Printers, Khairatabad, Hyderabad, published at Koti Meher Centre, Esamia Bazar, Koti, behind Govt. Women's College, Hyderabad.
**Editor: D.Nirmaladevi**

RNI No. APTEL/2002/7310 Postal Concession: R&D/
RNP/789/2006-08, Dt.25-8-2006

# మెహెర్‌బాబా

అవతార్ మెహెర్ బాబాకే అంకితమైన మాసపత్రిక

సంపుటి :7 సంచిక:1 హైదరాబాద్ ఏప్రిల్ 2008 పేజీలు: 40

Please visit us @ www.srimeherbaba.com వార్షిక సభ్యత్వం : రూ. 100/–

# 45వ వార్షికోత్సవం, ఖమ్మం సెంటర్

ఖమ్మం సెంటర్ 45వ వార్షికోత్సవం 2008 ఏప్రిల్ 27న నిర్వహిస్తున్నట్లు కార్యదర్శి ఆర్. రామచందర్ రావు ఒక ప్రకటనలో తెలిపారు. 27.4.2008న ఉ॥ 7 గం॥ల నుండి మ॥ 2 గంటల వరకు ప్రత్యేక కార్యక్రమం ఏర్పాటు చేసినట్లు ఆయన తెలిపారు.

ఉత్తరప్రదేశ్ రాష్ట్రంలోని లక్నోలో గల అంబేద్కర్ సెంట్రల్ యూనివర్సిటి మాజి ఉప కులపతి డా॥ డి.ఆర్. గాడేకర్ ప్రధాన వక్తగా అవతారుని గురించి ప్రసంగిస్తారు. అలాగే శ్రీ ఎల్.బి.థాడే, (అహ్మద్‌నగర్) బి.రామకృష్ణయ్య, (హైదరాబాద్) మెహెర్‌బాబా గురించి ప్రసంగిస్తారని ఆయన అన్నారు.

కాగా, అవతార్ మెహెర్‌బాబా, అహ్మద్‌నగర్ సెంటర్ ప్రేమికుల ప్రత్యేక భజన కార్యక్రమాలు ఈ సందర్భంగా ఏర్పాటు చేసినట్లు రామచంద్రయ్య తెలిపారు.

ప్రేమికులు ముందురోజు అనగా 26.4.2008 రాత్రికే రావల్సిందిగా ఆయన ఆహ్వానించారు. తగిన భోజన, బస ఏర్పాట్లు చేసినట్లు ఆయన తెలిపారు.

# నర్సన్నపేట సెంటర్ ప్రారంభోత్సవం

అవతార్ మెహెర్‌బాబా నర్సన్నపేట సెంటర్, శ్రీకాకుళం జిల్లా కొత్తగా నిర్మించిన బాబా సెంటర్ భవన ప్రాంగణాన్ని స్థానిక శాసన సభ్యులు ధర్మాన కృష్ణదాస్ 20.04.2008 ఉ॥ 8 గం॥లకు ప్రారంభిస్తునారని తెలిపారు.

అనంతరం, పార్లమెంట్ సభ్యుల నిధులతో నిర్మించిన అవతార్ మెహెర్‌బాబా కమ్యూనిటి హాల్, ఉచిత వైద్యశాలను శ్రీకాకుళం పార్లమెంటరీ నియోజకవర్గం సభ్యులు ప్రారంభిస్తారని ఆహ్వానం పంపారు.

ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన బాబా ప్రేమిక సహవాస్ కార్యక్రమాన్ని ఉ॥9.30కు బగ్గు లక్ష్మణ్ రావు, నర్సన్నపేట మాజీ యం.ఎల్.ఎ. ప్రత్యేక ఆహ్వానితులుగా పాల్గొంటున్నారని, శ్రీ బి.రామక్రిష్ణయ్య, శ్రీ సి.వై.చింతామణి, శ్రీ కె.అప్పలనారాయణ, శ్రీ యస్.వి.సత్యన్నారాయణ, శ్రీ డి.శ్రీనివాసరావు, శ్రీ కె.మెహెర్ వెంకటేశ్వర రావు, శ్రీ పి.వి. రంగప్రసాదరావు తదితరులు ఉపన్యాసకులుగా పాల్గొంటున్నారని తెలిపారు.





## బాబా సందేశం

If you snap your connections with the world, you become free of all worries.

ప్రాపంచిక విషయాలతో తెగతెంపులు చేసుకుంటే మీకు ఎలాంటి ఆందోళనలు, సమస్యలు ఉండవు.

**- మెహెర్‌బాబా**

## లోపలి పేజీలలో...


1. సంపాదకీయం 5
2. మెహెర్‌మాయ 6-15
3. చెన్నైయ్ సహవాస్ 16-17
4. మెహెర్‌బాబా ప్రార్థనలు 18
5. లార్డ్ మెహెర్ 19-27
6. బాటసారులు 28-29
7. మా మాటలు 30-32
8. స్పిరిచ్యువల్ ఇండియా 33-34
9. నిజామాబాద్ గోష్ఠి 35-36
10. మెహెర్‌బాబా శతకం 37
11. జీవిత సభ్యత్వం 38



గౌరవ సంపాదకులు
**మల్లాది కృష్ణానంద్**
**99595-53218,**
**040-27860079**

వ్యవస్థాపకులు:
**దశిక ప్రసాదరావు**
040-65699611
040-64542370


**మనవి**

మీ వ్యాసాలు, లేఖలు ఇతర సమాచారం మాకు ప్రతినెల 4వ తేదీ లోపల అందేలా పంపవలసింది. పత్రికను ప్రతినెల 19 లేదా 20వ తేదీ పోస్టు చేస్తున్నాం. మీకు 25వ తేదీలోగా పత్రిక మీ ముంగిట ఉ ంటుంది.

Please visit : www.srimeherbaba.com

## రవీంద్ర భారతిలో అవతారుని

# My wish సంబరాలు

మెహెర్‌బాబా My wish - నా ఆకాంక్ష అని తన సందేశాన్ని ఇచ్చి 2008 మే నాటికి 50 సంవత్సరాలు నిండుతున్నాయి.

ఈ సందర్భాన్ని పురస్కరించుకు హైదరాబాద్‌లోని రవీంద్రభారతిలో 2008 మే 25న పెద్ద ఎత్తున సంగీతభరిత- సహవాస్- గోష్టిని-అవతారుని ఆకాంక్ష స్వర్ణోత్సవ వేడుకలు- జరిపేలా తగిన ఏర్పాటు చేసినట్లు స్థానిక సెంటర్ కార్యదర్శి పి. రాజేంద్ర మెహెర్ తెలిపారు.

తెలుగు ప్రాంతీయులకు ఇదొక అరుదైన అందివచ్చిన అవకాశం అని, ఈ కార్యక్రమంలో పాల్గొనేందుకు మెహెర్‌బాబాకు అత్యంత సన్నిహితులైన సోదరద్వయం సోరబ్- రుస్తుంలు (పూనే) ప్రత్యేక ఆహ్వానితులుగా హాజరవుతున్నారని ఆయన తెలిపారు.

సోరబ్-రుస్తుం- కవలలు- మెహెర్‌బాబా సోదరుని కుమారులుగా బాబా ప్రేమికులు చాలామందికి తెలుసు.

2008 మే 25న సాయంత్రం 5 గంటల నుండి రాత్రి 8 గంటల వరకూ ఈ ప్రత్యేక కార్యక్రమం ఏర్పాటు చేశామని, బాబా ప్రేమికులు సాయంత్రం 4.30 ని॥లకే తమ సీట్లలో కూర్చుని నిర్వాహకులతో సహకరించాలని రాజేంద్రమెహెర్ కోరారు.

కవ్వాలీలు- ఘజల్సుతో కూడిన ఈ ప్రత్యేక అరుదైన కార్యక్రమానికి బాబా ప్రేమికులు అందరూ తప్పక హాజరుకావాలని ఆయన అన్నారు.

## మంచిర్యాల

అవతార్ మెహెర్‌బాబా మంచిర్యాల సెంటర్ 18వ వార్షికోత్సవ ప్రేమిక సహవాస్ శ్రీ విశ్వనాధాలయ ప్రాంగణంలో 12.04.2008 శనివారం ఉ॥ 5.30 నుండి మ॥2 గం॥ల వరకు ప్రత్యేక కార్యక్రమం ఏర్పాటు చేసినట్లు ఆహ్వానం పంపారు.





సంపాదకీయం

# పత్రికకు 8 సంవత్సరాలు

మెహెర్‌బాబా మాసపత్రిక ప్రారంభించి 8 సంవత్సరాలు నిండాయి.

మెహెర్ సందేశ్ పేరున మే 2001లో పత్రికకు శ్రీకారం చుట్టాం. ఆ దరిమిలా 2002 ఏప్రిల్ నుండి మెహెర్‌బాబా మాసపత్రికగా ప్రచురిస్తున్న సంగతి మీ అందరికి తెలుసు.

ఏతావాతా నేటికి పత్రికకు 8 సంవత్సరాలు. ఇంతకాలం ఎంతో ప్రేమతో మమ్ముల్ని ప్రోత్సహిస్తున్న మెహెర్ పాఠక మహాశయులందరికి హృదయపూర్వక వందనాలు.

ఈ సంచికలో ప్రత్యేక శీర్షికగా శ్రీమతి మెహెర్‌మాయ, మెహెరుని మాయ గురించి ప్రచురించాం. మెహెరుని మాయామయ చిద్విలాసం ఏమాదిరి ఉంటుందో ఈ శీర్షిక చదివిన వారికి అర్థమౌతుంది.

2008 మే 3,4 తేదీలలో చెన్నైలో అదిపెద్ద ప్రేమిక సహవాస్ ఏర్పాటు చేశారు.

2008 మే 25న హైదరాబాద్‌లోని రవీంద్రభారతిలో పెద్ద ఎత్తున సంగీత భరిత సహవాస్ గోష్టిని- అవతారుని ఆకాంక్ష - My wish స్వర్ణోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించాలని నిర్ణయించారు.

అమెరికాలోని మెర్టిల్‌బీచ్ సెంటర్‌లో మెహెర్‌బాబా మే 1958 మే నెలలో తన ఆకాంక్ష - తన ప్రేమికులు ఏమాదిరి ఉండాలో, ప్రవర్తించాలో తెలియజేశారు.

ఆనాటి విషయాలను ఒక మారు గుర్తుచుకునేలా మే 25న హైదరాబాద్‌లో గొప్ప సంగీత భరిత సహవాస్ ఏర్పాటు చేశారు.

ఈ కార్యక్రమానికి బాబా సోదరుని కుమారులు ప్రత్యేక ఆహ్వానితులు.

వీలు చూసుకుని అధిక సంఖ్యలో పై రెండు కార్యక్రమాలలో పాల్గొనేలా ప్రతి ఒక్కరు తమ ప్రయత్నం చేయవల్సింది.

కాగా, మెహెర్‌బాబా మాసపత్రిక అభివృద్ధికి తోడ్పడేలా ప్రతి బాబా ప్రేమికుడు తగిన సహకారం అందించవల్సిందిగా కోర్తున్నాం.

# అరుదైన విషయం!!

# మెహెర్‌మాయ నమ్మలేని నిజం

**-మల్లాది కృష్ణానంద్**

నిజం!

ఈ వ్యాసాన్ని నేనుగా గానీ- మరెవరైనా చెబితే- విన్నవాళ్ళు, "ఓ కథ"లే అని కొట్టి పారేయొచ్చు.

అది సహజం!!

"నేనైనా" అంతే చేస్తానని నాగట్టి నమ్మకం!!

చదువుకున్నవాళ్ళు, తమ కళ్ళతో చూస్తేనేగానీ అన్ని విషయాలను నమ్మరు.

కనిపించని విషయాలను అసలే నమ్మరు.

నేటితరంలో గాంధీజీని ఆడిపోసుకునే వాళ్ళున్నారు. అలాగే- ఆయన గురించి అంతా 'హైప్' అనేవాళ్ళు అధికంగా ఇటీవల తారసపడుతున్నారు. ఇదంతా ఎందుకంటే 'మెహెర్‌మాయ' గురించి కూడా అలాంటి ఆలోచనలు వచ్చే అవకాశాలు ఎన్నో వున్నాయి.

ఇదంతా ఇలా వుంచండి!!

నేను, శ్రీమతి "మెహెర్‌మాయ"తో 2008 జనవరి 31 అమరతిథినాడు ఎగువ మెహెరాబాద్‌లో బాబా సమాధి సమీపంలో సాయంత్రం 7 గంటల సమయంలో సుమారు ఒక గంటసేపు పైగా మాట్లాడాను. ఆ సమయంలో నాతో పాటు మెహెర్‌బాబా వేషధారి- ప్రముఖ హైకోర్టు న్యాయవాది- హరిమెహెర్- విశాఖపట్నం- (ప్రస్తుతం- హైదరాబాద్) - నా ప్రక్కనే వున్నారు. అలా అనేకంటే - 'మెహెర్‌మాయ' గార్ని పరిచయం చేసింది హరిమెహెర్ అంటేనే సబబు.

**మెహెర్‌బాబా స్వయంగా ఒక పాపకు పెట్టిన పేరు- "మెహెర్‌మాయ".**

అది 1959 మే 26 నాటి మాట.

ఆ 'మెహెర్‌మాయ' నేడు విశాఖజిల్లాలోని "భీమ్లి" బాబా సెంటర్‌ను తమ ఇంట్లో నిర్వహిస్తూ- ఆ ప్రాంత ప్రేమికులందరికీ సుపరిచితురాలు.

ఇకపై మెహెర్‌మాయతో నా ఇంటర్వ్యూను, ఆసాంతం ఆవిడ మాటల్లోనే మెహెర్‌బాబా పాఠకులకు ప్రత్యేక శీర్షికగా ఈ సంచికలో అందిస్తున్నాం.

దయచేసి స్పందించండి!!





"నేను 1959 మే 26న పూనేలోని డేవిడ్ సశూన్ ఆసుపత్రిలో పుట్టాను.

మెహెర్‌బాబా జన్మించిన ఆసుపత్రి కూడా అదేనని - నాకిప్పుడు తెలిసింది!!

బాబాకు అత్యంత సన్నిహితులు, గొప్ప సంస్కృతాంధ్ర పండితులైన డా॥జి.ఎస్.ఎన్.మూర్తి నాకు స్వయాన మేమమామ. ఆయన మా అమ్మగారికి తమ్ముడు.

మూర్తిగారు- మా అమ్మను తీసుకుని మెహెర్‌బాబా గురుప్రసాద్‌లో దర్శనమిస్తుంటే -1959 మే 26న అక్కడికి తీసుకెళ్ళారు.

మా అమ్మపేరు లలితా దేవి. మా అమ్మకు మెహెర్‌బాబా అంటే తన తమ్ముని గురువుగా మాత్రమే తెలుసు. అంతకుమించి ఆయనపై నమ్మకం -గురి-లాంటివి బొత్తిగా ఏమీ లేదు.

అప్పటికి ఆమెకు ఇద్దరు కొడుకులున్నారు. ఒకనికి 8 సంవత్సరాలు, రెండోవానికి ఐదేళ్ళ వయస్సూను. ఆమెకు ఆడపిల్లలు లేరని గిలి వుండేది.

మెహెర్‌బాబా- నాకొక ఆడపిల్లను ప్రసాదిస్తే బాగుంటుందని మనస్సులోనే ఆమె అనుకుందట.

అలా అనుకుంటూనే ఈ మూగవాని వల్ల అదంత సాధ్యమా? - అని మనస్సు కుదటపర్చుకుందటామె.

ఇది ఆమె నాకు చెప్పిన మాటలు. మా అమ్మగారిప్పుడు లేరు!!

గురుప్రసాద్‌లో బాబా దర్శన సమయంలో అన్ని వరుసల్లో అందరికంటే దాదాపు

చివరాఖరున మా అమ్మ కూర్చున్నారు. మా అమ్మకి వెనక్కాల డా॥ సుబ్రహ్మణ్యం అయ్యంగార్ వున్నారు. డా॥ సుబ్రహ్మణ్యం అయ్యంగార్ పూనే నగరంలో ప్రముఖ స్త్రీ వైద్య నిపుణులుగా ప్రఖ్యాతి!!

ఆమె బాబా భక్తురాలు కూడా!!

మా అమ్మ బాబాని చూస్తూ మనస్సులో అనుకున్న కొద్ది క్షణాల్లోనే మెహెర్‌బాబా డా॥ సుబ్రహ్మణ్యం అయ్యంగార్‌ని పిలిచి, బాబా ఆమెతో – నీ ముందు కూర్చున్న స్త్రీని నీతో తీసుకెళ్ళి– నీకూతురిగా – ఆసుపత్రిలో చేర్పించమని ఆదేశించారు.

ఆ డాక్టరు ఎవరో మా అమ్మకు తెలియదు. బాబా సంజ్ఞల ద్వారా చెప్పగా – ఆమె బాబా చెప్పినట్లు చేసింది!!

నన్నెందుకు ఆసుపత్రికి తీసుకెళ్తున్నారని మా అమ్మ అంటే, ముక్తసరిగా, ఇది బాబా ఆదేశం, అని మాత్రం చెప్పారు.

ఆ తర్వాత, బాబా జి.యస్.ఎన్.మూర్తిని పిలిచారు.

“నా అనుమతి లేకుండా ఆమెనెందుకు తీసుకొచ్చావ్” అని ప్రశ్నించారు.

మూర్తిగారి దగ్గర జవాబు లేదు.

నిన్ను దర్శించుకోవడానికి వచ్చిందని మాత్రం శ్రీ మూర్తి సమాధాన మిచ్చారు.

మరే ఉద్దేశ్యం లేదా? అని బాబా తిరిగి అన్నారు.

ఇంతలో మా రెండవ అన్నయ్య ఏదో మారాం చేస్తుంటే, అతనితో బాబా చాలాసేపు ఆడుకున్నారు.

అలా ఆసుపత్రికెళ్ళిన మా అమ్మ– అదే రోజు రాత్రికి **ఆరునెలల ఒక రోజు నిండిన ఒక ప్రీమెచ్యూర్ బేబీకి తల్లి అయింది.**!!

బాబాని దర్శించుకున్న రోజుననే, ఆ రోజు రాత్రికే మా అమ్మ పురుడుపోసుకుంది!! పిండం– కేవలం ఒక మాంసం ముద్దలా వుంది!!

దానికొక ఆకారం లేదు.

గోళ్ళు–జుత్తు లాంటివి అసలే లేవు. ఆహారం ఎలా పెట్టాలో తెలియదు.





పుట్టిన బిడ్డ కాలి– తొడలోనించి రక్తం ఎక్కించారని చెప్తారు. ప్రతి రోజూ– ఈ పిండానికి అవసరమైన రక్తం యిప్పించడానికి – మండలి సభ్యుల్ని రోజుకొకరి చొప్పున రక్తదాతగా బాబా ఎంపిక చేసి పంపారు.

మూడు నెలలు దాటేదాకా పుట్టిన బిడ్డని తల్లి చూడలేదు.

వైద్యులు చూపించలేదు.

బిడ్డని ఇంక్యుబేటర్‌లో వుంచారు. మూడ్నెళ్ళు దాటాక అవయవాలు ఒక్కొక్కటి కన్పించాయన్నారు.

నా కోసం బాబా ఎంతో కష్టపడావడరనిపిస్తుంది!!

అలా మా అమ్మ ఆ ఆసుపత్రిలో ఐదు నెలలు పైగానే వుంది.

డా॥ సుబ్రహ్మణ్యం అయ్యంగార్ ఇంటి నుంచి భోజనం క్యారియర్ ఆమె కోసం వచ్చేది. ఆమెకు ఆ భోజనం నచ్చేదికాదు. అక్కడి భాష అర్థమయ్యేదికాదు. వారి మాటలు బోధపడేవి కావు.

ఎన్నో రోజులు ఒంటరిగా – దిగాలుగా వున్నానని ఆమె చెప్పింది.

మా నాన్నగారు రైల్వేలో ట్రాఫిక్‌ఇన్స్పెక్టర్‌గా పనిచేశేవారు.

ఆయన పేరు యల్లాపంతుల కామేశ్వర శర్మ.

వై.కె.శర్మ అనే వారందరూ.

మా అమ్మ ఆసుపత్రిలో వున్న ఆర్నెళ్ళు– ఆయన్ని ఆరు నెలల పాటు రైల్వే వాళ్ళు ఆయన్ని తప్పనిసరి శిక్షణ– (కంపల్సరీ ట్రైనింగ్) కై పంపారు.

అలా అమ్మ ఒంటరిదయ్యింది. ఇలా– ఆరు నెలలు జరిగిన తంతులో మా అమ్మ ఢీలా పడింది. చాలా డిప్రెస్‌నయ్యానని చెప్పింది.

ఒకరోజు ఆసుపత్రిలో ఐదవ అంతస్థునుంచి దూకేయాలని అనుకుంది.

వింత శిశువుని కదా.

నన్ను చూడ్డానికి చాలా మంది వచ్చేవారట. ఇదొక అరుదైన ప్రసవంగా డాక్టర్లు– చాలా మంది పరీక్షలకోసం వచ్చేవారు.

ఇంతకీ– ఈ బిడ్డ ఆడపిల్లనో, మగపిల్లోడో చెప్పనలవికాని పరిస్థితుండేది.

అసలు బ్రతకడం కష్టమని– పరీక్షించిన డాక్టర్లు నిర్ధారించేవారు.

ఆ ఆసుపత్రికి ఇలాంటి కేసు ప్రప్రథమమని అక్కడివైద్యులు అనేవారు.

ఈ బాధ భరించలేక ఒక రోజున అమ్మ ఆత్మహత్యా ప్రయత్నం చేయబోతే మాత్రం – బాబా మండలి వారు ఎవరో ఆసమయంలో వచ్చి– ఆమె మనస్సు కుదట పడేలా

చేశారని తన జ్ఞాపకాల దొంతరలను ఎన్నోమార్లు ఆమె నాకు చెప్పింది.

నీ కూతురు బ్రతుకుతుంది. భయపడకు. ఇది 'బాబా వాగ్దానం' అని బాబా మండలి సభ్యులు మాత్రం మా అమ్మకు ఊరట కల్గించేవారు.

తొలిసారిగా బిడ్డను చూపించింది కూడా– దాదాపు ఈ సమయంలోనే.

బిడ్డను చూసిన తల్లి తల్లడిల్లిపోయింది. ఈ పిల్ల నాది కాదని వాపోయింది.

గొల్లున ఏడ్చేశింది. ఈ పిల్ల నాకు పుట్టింది కాదని గోల చేసింది. ఈ పిల్ల నాకు పుట్టలేదంది. డాక్టర్లు ఎంత చెప్పినా విన్నది కాదట. బిడ్డ బరువు ఒక పౌండు వుంది. చిన్న సైజు రుబ్బురోలు పొత్రంలా వుందట. మా అమ్మ పడిన నరకయాతన ఆమె చెప్తుంటే ఎవరమైనా ఊహించుకోగలం. అక్కడ భాష ఆమెకి అర్థమయ్యేదికాదు. తిండి రుచించేదికాదు. సుతరాం తెలియని ప్రాంతం.

ఐతే, మా అమ్మ మరోమాట చెప్పేది.

తన మనస్సులో కాఫీ, లేదా టీ కావాలనుకున్న తడవుగానే అవి జరిగిపోయేది అని చెప్పింది.

ఆర్నెల్లు తర్వాత– శిక్షణ పూర్తయ్యాక పూనేకు నాన్నగారొచ్చారు.

బిడ్డతో కల్సి అందరూ బాబా దగ్గరకెళ్ళారు.

బాబా బిడ్డని తన చేతుల్లోకి తీసుకుని **"ఇది నా మాయ"** అంటూ పై పైకి ఎగురవేశారు. అలా బాబా ఎగిరేస్తుంటే మా అమ్మ అయ్యో–అంటూ భయపడినట్లు 'అయ్యో' అని పైకి అనేశానని అమ్మనాతో చెప్పింది.

ఆ రోజున బాబానే స్వయంగా – బిడ్డకు **"మెహెర్‌మాయ"** అని పేరు పెట్టారు. ఆ పేరుతోనే నేటికీ చిరతార్థమయ్యిందంటారామె.

ఆ తర్వాత, మా నాన్న ఒక గాజు పెట్టెలో బిడ్డనుంచుకుని స్వగ్రామం– విజయనగరం చేరారు. ఊర్లో కొచ్చాక ఉయ్యాలలో వేశారు. చిన్న గిన్నెలో పాలుపోసి, దీపం వత్తిలాంటి దాంతో ఎనిమిది నెలలు వచ్చేదాకా నాకు పాలు పట్టారు. ఏడాది పాటు – మగతగా – ఎక్కువగా నిద్రలోనే ఉండేదానినట. నాకు నీళ్ళు పోయాలంటే కూడా భయపడేవారు. ఆ పసిప్రాయంలో ఏం చేయాలన్నా అమ్మ తెగ భయపడిపోయేది.

పాకటం– గుమ్మాలు దాటడం– బోర్లాపడటం– బొబ్బట్లు పంచడం– ఇవేమీ నేనెరుగనన్నారు.

బాబా దగ్గర్నుంచి మా వూరికి వచ్చేటప్పుడు మా అమ్మకు బాబా ఒక ఫోటో, చిన్ని గిన్నె, ముఖమల్‌గుడ్డలాంటివి ఇచ్చారు.





ఏడాది దాటాక మజ్జిగ అన్నం పెట్టారు. ఆ తర్వాతర్వాత ఏదో ఒక ఆధారంతో లేచి నిలబడటం మొదలెట్టాను.

ఐనా కూడా – ఎప్పుడూ – ఏదో ఒక నలత నన్ను వెంటాడుతూనే వుండేది. మెహెర్‌బాబాకు ఈ విషయాన్నే శ్రీ జి.యస్.యన్. ఉత్తరంలో తెలిపారు.

పాలు పట్టుంటే– బొడ్లోంచి వచ్చేసేవి. ఇందుకోసం పూనే నుంచి ప్రత్యేకంగా బాబా ఒక మందు పంపారు.

ఇలా కొంతకాలమయ్యాక నాకు సుమారు మూడేళ్ళ వయస్సులో నన్ను తీసుకుని మా అమ్మ–నాన్నలు తిరిగి బాబా దర్శనం చేసుకున్నారు.

అదెలా అంటే, మా నాన్నగారికి ఆరోజుల్లో ముంబాయిలో ఏదో పనుంటే వెళ్తూ– మమ్మల్ని కూడా తీసుకెళ్ళి పూనేలో బాబా దర్శనం చేయించారు.

ఆ రోజున నేను దర్శించుకున్న మెహెర్‌బాబా దివ్యరూపం ఇంకా నా మనస్సులో పదిలంగా వుంది. ఆయన ధరించిన గులాబీ రంగు కోటు, అందమైన ఆయన వర్చస్సు– ఆయన అందమైన కళ్ళు , ముక్కు నేనెప్పటికీ మర్చిపోలేను.

మరో విశేషం ఏమంటే– మా అమ్మ–నాన్నలకు మాత్రం అవతార్ మెహెర్‌బాబా పై నమ్మకం లేదు.

అంతేకాదు మెహెర్‌బాబా **"ఆ ఇచ్చేదేదో శుభ్రమైన పిల్లనే ఇవ్వొచ్చుగా"**–

కానిపక్షంలో కుదరదనే చెప్పొచ్చుగా అని నిష్ఠూరంగా బాబానుద్దేశించి ఆమె తరచు అంటుండేది. తనలోతాను వాదులాడుకునేది.

నేనిప్పుడు నిక్షేపంగానే వున్నానంటూ– నవ్వుతారామె.

ఇంత జరిగినాక కూడా – మా అమ్మ నన్నెంతో అల్లారు ముద్దుగానే పెంచింది. నన్ను వదలి ఒక్క క్షణం వుండేదికాదు.

**నా పేరు నచ్చలేదు**

'మెహెర్‌మాయ'– ఈ పేరు మా అమ్మ–నాన్నలకు నచ్చలేదు. ఎలాగైనా పేరు మార్చాలని ప్రయత్నించారు. నాకు నాలుగైదు సంవత్సరాల వయస్సులో రెండు–మూడు సార్లు ఈ ప్రయత్నం చేశారు. అయితే వారి ప్రయత్నం ఫలించలేదు.

ఒకసారి ఏమయిందంటే, బారసాల కార్యక్రమం – తంతు ప్రారంభమయింది. సరిగ్గా పేరు పెట్టే సమయంలో దీపారాధనపై నాకాళ్ళు పడి పాదాలు కాలినాయి.

మరోసారేమో – నా గౌనుకు నిప్పు అంటుకుంది. ఇలా ఏదో ఒక అపశకునం ఎదురయ్యేసరికి – పేరు మార్పు ప్రక్కకు పెట్టారు.

ఇష్టం లేకున్నా- అయిష్టంగానే తమలో తాము సర్ధిచెప్పుకున్నారు.

మెహెర్‌మాయగానే స్కూల్లో జాయిన్ చేశారు. ఆ సమయంలో మేం "కుమారి" అనే ప్రాంతంలో ఛత్తీస్‌గడ్‌లో వున్నాం. ఆ తర్వాత మా నాన్నగారికి అక్కడ్నుంచి మధ్య ప్రదేశ్ లోని "భిలాయి"కి బదిలీ అయింది. భిలాయిలో ప్రైమరీ స్కూలులో జాయినయ్యాను. ఆ తర్వాత రాయిపూర్‌కు (యం.పి) చేరాం. ఇక్కడ డిగ్రీలో చేరాను. రాయిపూర్‌లో డిగ్రి పూర్తి అయ్యేలోగానే 1979లో నా వివాహం శ్రీ నేమాని గౌరీపతి శాస్త్రిగారితో నిశ్చయమయింది. అప్పటికి నాకు 20 ఏళ్ళు. ఆయనేమో వెంకటరమణుని భక్తుడు. మా ఇంట్లో బాబా భజన జరుగుతున్నా - నేటికీ ఆయన తన పనేదో- తనేదోలాగానే వుంటారు. నాకేమాత్రం అభ్యంతరం చెప్పరు.

ప్రస్తుతం విశాఖపట్నం దగ్గరగల భీమ్లీ సెంటర్ మా ఇంట్లోనే నిర్వహిస్తున్నాం. సుమారు 17 సంవత్సరాలుగా బాబా సెంటర్ నిర్వహిస్తున్నాం.

మానాన్న గారికి కూడా నేనంటే ఎంతో ప్రేమ వుండేది. నాకు ఒంట్లో బాగా లేదంటే ఉద్యోగానికి సెలవ్ పెట్టేశేవాడాయన. ఏమైనా బాబాపై మాత్రం ఏమాత్రం నమ్మకం లేదు. మా అమ్మకు- నా పేరు మార్పు విషయంలో విఫలమయ్యాక కొంతమేర నమ్మకం కల్గింది. బాబా ఫోటోని తన ప్రార్థనా మందిరంలో వుంచింది. ఫోటోకు పూలు పెట్టేది. నా చేత కూడా పూలు- ప్రార్థనలు చేయించేది. ఈయన వల్లనే నీవు బ్రతికావనీ చెప్పేది.

**భీమ్లీ**

నాకు పెళ్ళయ్యాక భీమ్లీకి వచ్చాం. నా భర్త బి.యస్సీ., బి.ఇ.డి., సైన్స్ మాస్టారుగా, ఆ తర్వాత హెడ్మాస్టారుగా భీమ్లీలోనే రిటైరయ్యారు. ఆ తర్వాత స్థానిక నూకాలమ్మ గుడిదగ్గర చిన్న ఇల్లు కొనుక్కున్నాం.

నాకు కుట్లు- అల్లికలంటే ఎంతో ఇష్టం. మా ఏరియాలో నాతోకల్సి అల్లికలకోసం చాలామంది ఇరుగుపొరుగు తోటి స్త్రీలు, మా ఇంటికి వస్తూపోతుంటారు. అనేక రకాల అల్లికలు, కుట్లు- నాకు తెల్సినవి వాళ్ళకు నేర్పుతుంటాను.

అలా ఒక రోజున బాబా ప్రేమికురాలు శ్రీమతి రమ మా ఇంటికి వచ్చింది.

ఆమె మెహెర్‌బాబా ఫోటో మా ఇంట్లో చూసి ఆశ్చర్యపడింది.

బాబా ఫోటో మీ ఇంట్లో ఎలా? అని ప్రశ్నించింది.

**నేను బాబా కూతుర్ని- అని తపీమని చెప్పాను.**

డా॥ జి.ఎస్.ఎన్. మేనమామనీ పరిచయం చేసుకున్నాను.





అలా మా పరిచయం- మంచి స్నేహంగా బలపడింది. ఆర్నెళ్ళలో మెహెర్‌బాబా భజన భీమ్లీలో 'రమా' గారింట్లో ఏర్పాటు చేశాం. 1991లో డా॥ జి.ఎస్.ఎన్.ని ఆహ్వానించి తొలిసారిగా భీమ్లీలో బాబా సహవాస్ ఏర్పాటు చేశాం. అలా- అలా - మెహెర్‌బాబా పరిధిలో - నా పరిచయాలు పెరిగాయి.

ఆ తర్వాత సుమారు నాలుగేళ్ళకు - శ్రీమతి రమ వారుంటున్న ఇల్లు ఖాళీ చేసి మరోచోటకు వెళ్తున్నారు.

ఆ సమయంలో బాబా సెంటర్ ఎక్కడ నిర్వహించాలనే ప్రశ్న ఎదురైంది.

మీ ఇంట్లో బాబా సెంటర్ నిర్వహించరాదా? అని శ్రీమతి రమ అడిగితే, మావార్ని అడగమన్నాను.

ఆమె అలాగే చేశింది. చాలాసేపు ఆలోచించి "నేమానివారు" సరేనన్నారు.

అలా 1995 నుంచీ నేటిదాకా మా ఇంట్లో- బాబా సెంటర్ నిర్వహిస్తున్నాం.

ప్రతి సంవత్సరం వార్షికోత్సవం జరుపుతున్నాం.

నాకు యిద్దరు పిల్లలు. మగపిల్లవాడు విజయ్ (26). సాఫ్ట్‌వేర్ ఇంజనీర్‌గా విశాఖలోనే వున్నాడు.

మెహెర్‌శిల్ప (23) అమ్మాయి, ఫిజియోథెరపి కోర్సు పూర్తిచేసి ప్రాక్టీసు ప్రారంభించింది.

పిల్లలు బాబాని ప్రేమిస్తారు.

వాళ్లకి పెళ్ళిళ్ళు చేయాలి.

మా ఆయన మాత్రం ఇంకా బాబా పరిధిలోకి రాలేదని నవ్వుతూ అన్నారు.

1959లో బాబా పాదాల చెంత పుట్టాను.

ఆ తర్వాత మూడేళ్ళ వయస్సులో ఆయన్ని దర్శించుకున్నా- 1991 దాకా బాబా ఊసే ఎరుగను.

ఇన్ని సంవత్సరాలు ఆయనకు దూరంగా వున్నాను.

1969 జనవరిలో బాబా దేహత్యాగం చేశారని తెలిసినాక మాత్రం మా అమ్మ మూడ్రోజులు అన్నపానాదులు ముట్టలేదు. తరచు రోదిస్తూవుండేది.

ప్రస్తుతం ప్రతి ఏడాది అవతారుని అమరతిథికి - పిల్లలతో కల్సి వెళ్తున్నాను.

అనేక ఉద్ధాన- పతనాలతో - చిత్రవిచిత్రమైన జీవితంతో నేడు అవతారుని అనునిత్య నామస్మరణతో ఆనందంగా వున్నాను.

**ఇదండీ! 'మెహెర్‌మాయ'.**

# నేనెరిగిన " మెహెర్‌మాయ"

**-సి.వై. చింతామణి,**
**విజయనగరం**

మెహెర్‌బాబా దివ్య లీలా విలాసానికి ప్రతీక మెహెర్‌మాయ. అవతార్ మెహెర్‌బాబా భీమునిపట్నం కేంద్రం తన భుజస్కందాలపై మోస్తూ, సంసారిక జీవనం సాగిస్తు, వుద్యోగిగా, ఆరోగ్యంగా కనిపిస్తూ, ప్రతి సంవత్సరం మెహెరాబాద్‌లో వలంటీర్‌గా మనకు సేవలందిస్తున్న మెహెర్‌మాయను చూస్తే ఈమే పుట్టుకతో అంత అల్పజీవా? మాయను వశపరచుకుని, సృష్టిని శాసించే భగవంతుడు ఎంత సమర్థపాలకుడో అర్థమవుతుంది.

మాకు బంధువర్గంలో సభ్యురాలు గనుక, ఆమెతో గాని, మెహెర్‌మాయ మేనమామ డా॥ జి.యస్.మూర్తి గారితో గాని మా అనుబంధం గొప్పది. మనం చదివిన యీామె జన్మవృత్తాంతం వెనుక డా॥ మూర్తి గారి ప్రమేయం, బాబాతో అనుబంధం వున్నది. **"ఎవరి జీవితాలు కష్టాలతో పరీక్షింపబడతాయో వారు అదృష్టవంతులని"** బాబా అన్నారు. ఆడబిడ్డ కావాలని కోరి, ఆ బిడ్డ భారాన్ని పురిట్లోనే అనేక విషమ పరిస్థితుల నెదుర్కొన్న తల్లి లలితాదేవి. బిడ్డను కొన్ని నెలల పాటు చూడరాని దుస్థితికి, ఆత్మహత్యకు పాల్పడాలని హాస్పిటల్ భవనం ఎక్కి ప్రయత్నిస్తే, బాబా (పూనా సెయింట్ సాసూన్ ఆసుపత్రిలో) దూతను పంపి ప్రయత్నం విరమింప చేసారు. ఐదునెలలు దేశంకాని దేశంలో, ఒంటరి జీవితాన్ని భాషా సమస్యలతో గడిపిన కాలంలో ఆ తల్లికి బాబా యందు వ్యతిరేక భావాన్ని కూడా కలిగించాయి బాబా భగవంతుడైయుండి ఎందుకిలా చేసాడని బాధపడేది. ఆసుపత్రి నుంచి సుదీర్ఘ కాలానంతరం స్వస్థలానికి బిడ్డతో బయలుదేరి, బాబా వద్దకు సెలవు దర్శనానికి వెళ్తే, బాబా బిడ్డను తన ఒడిలోనికి తీసుకుని, బంతిలా గాలిలోనికి ఎగురవేసి దీనికి మెహెర్ మాయ అని నామకరణం చేస్తున్నానన్నారు. ఇంటికి వచ్చాక బిడ్డ ఆరోగ్యం గురించి వాకబు చేస్తూ వచ్చారు. తండ్రి కామేశ్వర శర్మ తర్వాత కాలంలో 'మెహెర్‌మాయ' పేరును మార్చాలని చేసిన ప్రయత్నాలు విఫలమయ్యాయి. యితను స్వామి శివానంద మహర్షి అనుచరుడు.





మెహెర్‌మాయాను పసితనంలో ఒకసారి బాబా వద్దకు తీసుకు వెళ్లారు. బాబా నాకు చూచాయగా గుర్తువున్నారంటుంది మాయ. ఈమె తల్లి గారు తర్వాత కాలంలో బాబా ప్రేమికురాలై అంత్య కాలం వరకు బాబా ప్రార్థనలు, కీర్తనలు, హారతులు వల్లె వేస్తుండేది. మరణానంతరం ఎట్టి కర్మాకాండలు జరుపవద్దని కోరుతూ 1973లో బాబా స్మరణతో తనువు చాలించిన ధన్యజీవి.

ఇద్దరు జ్యేష్ఠ సోదరులు, బాబాయందు అనురక్తి కలిగినను, ప్రేమికులుగా గాని, కార్యకర్తలుగా గాని మారలేదు. మాయకు 1979 జూన్ 1వ తేదీ వివాహం అయింది. భర్త ఎన్.జి.పి.శాస్త్రి చాలా సౌమ్యుడు. మితభాషి. మౌనాన్ని అధికంగా యిష్టపడతాడు. అందరిలోకి వచ్చి బాబా కార్యక్రమాల్లో పాల్గొనడానికి ఆసక్తి చూపడు. కాని భార్య, బిడ్డలకు స్వేచ్ఛ నిస్తాడు. అలా తండ్రినుంచి గాని, సోదరులనుంచిగాని, భర్త నుంచి గాని బాబా కార్యక్రమాల్లో ప్రోత్సాహంలేని మెహెర్‌మాయకు చిన్నతనం నుంచి మెహెర్‌బాబా యందు ప్రేమ, విశ్వాసం మెండుగా వుండేవి. ఈమెకు స్ఫూర్తి ప్రదాత మన జి.ఎస్.ఎన్.మూర్తిగారు.

1983 సంవత్సరం డా॥ మూర్తి విజయనగరం కేంద్రంలో ఒక 8 రోజులు సీరియల్ లెక్చర్లు యిచ్చారు. అపుడు మెహెర్‌మాయ మూర్తి గారిని చూడాలని వచ్చింది. ఆనాడు మాయ జన్మవృత్తాంతం తొలిసారిగా సభలో వివరించి అందరిని ఆశ్చర్య పరిచారు. తరువాత 1984లో ఆమె విజయనగరం నుంచి కాపురం భీమునిపట్నం (విశాఖజిల్లా) మార్చింది. 1990లో నా మరదలు శ్రీమతి మండ రమ (పి.హెచ్., గవర్నమెంట్ పాలీటెక్నిక్) గృహంలో అవతార్ మెహెర్‌బాబా భీమునిపట్నం కేంద్రం ప్రారంభమయింది. రమకు మాయ వెన్నెముకగా నిలిచి భీమిలి కేంద్రంను చక్కని సెంటరుగా తీర్చిదిద్దారు. తర్వాత 1995లో కేంద్రం మెహెర్‌మాయ స్వగృహానికి తరలించారు. నాటి నుంచి నేటి వరకు సెంటర్ నిర్వహణకు మాయ ఎన్నో ఆటుపోట్ల మధ్య నిర్విరామంగా కృషి చేస్తోంది. అదృష్టవశాత్తు పిల్లలిద్దరు డా॥ శిల్పి, విజయ్‌లు చేదోడు వాదోడుగా వుంటారు. మాయ అన్నగారు డా॥ రామ మోహనశర్మ, సహాయంతో ఇంటిపై భాగం నిర్మించి మేడపై చక్కని బాబా మందిరం నడుపుతున్నారు. ఈ 17 సంవత్సరాల కాలంలో డా॥ మూర్తితో సహా ఎందరో మహానుభావులు, భీమిలి కేంద్రంలో మెహెర్‌బాబా దివ్య వాణిని వినిపించారు.

సహనశీలి, శాంత స్వరూపిణి, మృదుభాషిణి మెహెర్‌మాయ జననం బాబా దివ్య ప్రేమలీలా విశేషం. వెన్ను తట్టి బాబా అవతారోద్యమంలో ఆమెను వుత్తేజపరచిన డా॥జి.యస్.యన్.మూర్తి ఆదర్శజీవి. మెహెర్‌ప్రేమసాగరంలో పయనిస్తు, ప్రియతముని సేవలో గల సుఖసంతోషాలను పయనిస్తున్న సాటి ప్రేమికులకు అందజేయ గలుగుతున్న ధన్య జీవులు.

# మీరెళ్తున్నారా?

# చెన్నై సహవాస్

## 2008 మే 3, 4 తేదీలో

చెన్నై మహానగరంలో 2008 మే, 3,4 తేదిలలో పెద్ద ఎత్తున చేపట్టిన మెహెర్ ప్రేమిక సహవాస్ కార్యక్రమ వివరాలు ఇలా వున్నాయి.

**VENUE:** Padmavathi Kalyana Mandapam and Radha Kalayana Mandapam, 93/1 Arcot road, Virugambakkam. (Between National Theater and Petrol bunk) CHENNAI-600092

**BELOVED BABA SITTING UNDER THE PEEPUL TREE AT MEHER ASRAMAM, TEMPLE OF SILENCE, SAIDAPET, CHENNAI ON 4TH APRIL 1947- GOOD FRIDAY.**

## కార్యక్రమాలు

**03.05.2008 (శనివారం)**

ఉ॥ 8 నుంచి 9 వరకు -ఫలహారం, ఉ॥ 9 నుంచి మ॥ 1 వరకు - మెహెరాశ్రమం- మౌనదేవాలయం- సైదాపేట పర్యటన, మ॥ 1 నుంచి 2 వరకు -మధ్యాహ్న





భోజనం, మ॥ 2 నుంచి 3 వరకు- విశ్రాంతి, సా॥ 4 నుంచి 8 వరకు- సహవాస్, రా॥ 8 నుంచి 9 వరకు- బాబా ఫిల్మ్ ప్రదర్శన, రా॥ 9 నుంచి 10 వరకు -రాత్రి భోజనం, రా॥ 10 నుండి మెహెర్ దర్శనం - విశాఖపట్నం సెంటర్ వారి నాటక ప్రదర్శన.

**ప్రధాన సహవాస్ కార్యక్రమం 04.05.2008 (ఆదివారం)**

ఉ॥ 6 నుంచి 7 వరకు - నగరసంకీర్తన, సప్తవర్ణపతాక ఆవిష్కరణ, ఉ॥ 8 నుంచి 9 వరకు-ఫలహారం, ఉ॥ 9 నుంచి మ॥ 1 వరకు-ఉపన్యాసములు డా॥జి.ఎస్.ఎన్.మూర్తి, డా॥ వార్డ్ పాక్స్, భజనలు-మల్లిక్ అండ్ పార్టీ, కాకినాడ సెంటర్, మ॥ 1 నుంచి 2 వరకు-మధ్యాహ్న భోజనం, మ॥ 2 గంటలకు-తిరిగి సహవాస్, మ॥ 3.45 - ముగింపు మాటలు, సా॥ 4 గంటలకు - ఆరతి- జైబాబా.

గమనిక :

1) భోజన, బస ఏర్పాటు 3.05.2008 ఉ॥ 8 నుంచి 4.05.2008 సా.4 గంటల వరకూ పైన పేర్కొన్న వేదిక వద్ద ఉచితంగా ఏర్పాటు చేయడమైంది.

2) ఏప్రిల్ 15, 2008 లోగా ఎందరు పురుషులు, స్త్రీలు, ఏ రైలు, కోచ్ నెంబర్, తేదీ వివరాలు తెలియజేయవల్సింది.

Address:

Mr. Srini Babu, Kalaranjan School of Music, Flat No: C, No.53, AVM Avenue,First Main Road, Virugamobakkam, Chennai-600092, Cell.No.09841195273., Email Id : srinimusic@gmail.com. తెలియపరచవల్సింది.

3.05.2008 ఉదయం నుండి చెన్నై సెంట్రల్ రైల్వే స్టేషన్‌లో వాలంటీర్లు, ప్రేమికులకు స్వాగతం పలుకుతారు.

**సెంట్రల్ రైల్వే స్టేషన్ నుంచి సహవాస్ కార్యక్రమం జరుగుతున్న విరుగంబాకం వరకు సిటి బస్ నెం. 17యం, దూరం 10 కి.మి. ఆటోకు రూ.120/- కాల్ టాక్సికి రూ.190/- చార్జీలు వసూలు చేస్తారు.**

**వడపలని, కోయంబేడు బస్ స్టాండ్ నుండి వేదిక విరుగంబాకం వరకూ సిటి బస్ నెం. 17.17ఇ,17ఎఫ్ దూరం 5 కి.మి. ఆటోకు రూ.5/- వసూలు చేస్తారు.**

**ప్రేమికులు అధిక సంఖ్యలో పాల్గొనవల్సింది. మీ వివరాలు తగు ఏర్పాట్ల కోసం ముందుగా తెలియపరచవల్సింది. జైబాబా.**

# అవతార్ మెహెర్‌బాబా ప్రార్థనలు - ఆరతులు

అవతార్ మెహెర్‌బాబా - టైటిల్‌తో శ్రీ ఎన్.మహేశ్వరరావు, సికింద్రాబాద్ ఒక చిన్న ప్రార్థనలు ఆరతులు పుస్తకాన్ని ప్రచురించారు. షర్టు ప్లాకెట్‌లో పెట్టుకునేలా వున్న 66 పేజీల ఈ చిన్న పుస్తకంలో - సేవాధర్మంలో ప్రావీణ్యత చిహ్నం గురించి క్లుప్తంగా చెప్తూ ప్రారంభమై అవతారుని జీవిత చరిత్ర, విశ్వ సందేశం, మై విష్, భగవంతుడ్ని ఎలా ప్రేమించాలి? ఏడు సత్యాలు, భగవంతుడ్ని తెలుసుకోవడానికి 12 మార్గాలు, బాబా సందేశాలు, మెహెర్ సెంటర్లు ఎలా పని చేయాలి, అవతారుని నవ జీవనం, అఖండమౌనం, మస్తుల సేవ, మండలి ఏర్పాటు, దివ్యసమాధి ఇలా పలు అంశాలు చాలా వివరంగా సంక్షిప్తంగా ఈ చిన్న పుస్తకంలో సంకలనం చేశారు. అంతేకాదు. ఇంగ్లీషు-తెలుగు బాషల్లో ప్రార్థనలు, ఆరతులు, ఇంగ్లీషు- హిందిలో వున్న ఆరతులకు తెలుగులో సమాన అర్థం - ఇలా ఎంతో సమగ్రంగా సంకలనం చేసిన మహేశ్వరరావుని అభినందించాలి.

నిరాడంబర ప్రచురణగా, వాస్తవ ఖర్చులకు సరిపడేలా పుస్తక ప్రతి వెలను రూ. 5/-గా నిర్ణయించామని మహేశ్వరరావు పేర్కొన్నారు. లాభాపేక్ష ఏమాత్రం లేని ఈ ప్రచురణ ప్రతులు - బంధుమిత్రులకు - అందజేయడానికి ఎంతో బాగుంటుంది. వివాహాది శుభకార్యాల సమయంలో, బాబా ప్రేమిక సహవాస్‌లలో తమ దృష్టిలో బాబా గురించి తెలుసు కోవాలనుకునే వారికి ఈ ప్రస్తకం అందజేయాలను కోవడం ఉభయతారకమే!!

**ప్రతులకు:** ఎన్. మహేశ్వరరావు, ఇంటినెం. 20-151, ప్లాట్ నెం.సి- 15,వెంకటాపురం, సికింద్రాబాద్-500 015. ఫోన్- 27964050, సెల్-9441218841.





# స్పెషల్ బహుమతి
# ఆఖరుతేదీని పొడిగించడమైనది

మెహెర్‌బాబా పత్రిక సర్క్యులేషన్ కనీసం పదివేలు వుండాలన్నది మా ఆకాంక్ష. అంటే, పాఠకుల సంఖ్య కనీసం ఒక లక్ష అవుతారన్నది ఆశయం.

కోటి మందికి పైగా మెహెర్ ప్రేమికులున్న తెలుగునాట, పత్రిక సర్క్యులేషన్ కనీసం పది వేలయినా వుండాలన్నది మా ఆశయం.

## సహకారం

బాబా ప్రేమికులుగా 'మెహెర్‌బాబా పత్రికను' మనలో మనమే చదువుకుని తృప్తి చెందడం సరికాదు. మన బంధుమిత్రులందరికీ, అవతార్ మెహెర్‌బాబా గురించి తెలుసుకోవాలనుకునే వారందరికీ పత్రికను అందజేయడంలో మీ అందరి సహకారం కోర్తున్నాము. బాబా ప్రేమికులుగా ప్రతి ఒక్కరూ- తమ వంతుగా ఒక్కొక్కరూ నలుగురో/ ఐదుగురినో కనీసం సభ్యులుగా చేర్పించండి. వారందరికీ మెహెర్‌బాబా పత్రిక అందేలా మాతో సహకరించమని కోర్తున్నాము. ఇది అవతారుని సేవగా భావించమని అర్థిస్తున్నాము. పత్రిక ప్రతి నెలా 19/20 తేదీలలో పోస్టు చేస్తున్నాము. ప్రతినెలా 25లోగా అవతారుడు మీ ఇంటి తలుపుతడతాడు.

సాదరంగా ఆహ్వానించండి!!

## బహుమతి

**మెహెర్‌బాబా పత్రికకు అత్యధిక సంఖ్యలో చేర్పించిన Top Two Individuals కు గత ఏడేళ్ళుగా ప్రచురిస్తున్న మెహెర్‌బాబా మాసపత్రికలను నాలుగు వాల్యూంలలో వున్న బౌండ్ సంపుటాలను ప్రత్యేక బహుమతిగా అందజేయగలం. ఇది అమూల్య సంపద.**

**పాఠకుల విజ్ఞప్తి మేరకు ఈ "స్పెషల్ బహుమతి" ఆఖరు తేదీని 2008 జూన్ 30 వరకూ పొడిగంచడమైనది.**

**బహుమతిని 2008 జూలై ఒకటో తేదీన ప్రకటించి, అవతారుని మౌన దినం జూలై 10 నాడు మెహెరాబాద్‌లో బహుమతి అందించాలని నిర్ణయించడమైనది. బాబా ప్రేమికులు, సెంటర్లు- అందరూ ఉత్సహంగా పాల్గొని, ప్రోత్సహించాలని మనవి.**

# అవతార్ మెహెర్‌బాబా జీవిత చరిత్ర

ఆంగ్ల మూలం: - భావూ కల్చూరీ,
లార్డ్ మెహెర్
వాల్యూం-3 (1925-29)
**మెహెర్‌ప్రభు - వాల్యూం-3**
***- తెలుగుసేత: మల్లాది రామారావ్, న్యూఢిల్లీ***

బాబా పేరు పేరునా అందర్నీ పలకరించారు. కుశల సమాచారమడిగి తెలుసుకొన్నారు. దాదా చాన్జీ గారాల బిడ్డ తెహెమతాన్‌ని బాబా ఎత్తుకొన్నారు. బుగ్గలు నిమిరారు. ముద్దు పెట్టుకొన్నారు. సాయంత్రం వరకూ బాబా సమక్షంలో గడిపి, రాత్రికి పూనా వాపసు వెళ్ళి పోయారు. ఆనాటి నుంచీ దాదా ఛాన్జీ కుటుంబం బాబా దివ్య ప్రేమలో మునిగితేలారు.

**జోపిడీ నుంచి టేబల్ కాబిన్‌కు:**

బొంబాయి నుంచి తిరిగి వచ్చినప్పటి నుంచీ బాబా జోపిడీలోనే వుంటున్నారు. ఈ సంగతి పాఠకులకి తెలుసు. మార్చి 9వ తేదీన బాబా తన నిర్ణయం మార్చుకొన్నారు. నేటి నుంచి రాత్రిళ్ళు టేబుల్ క్యాబిన్‌లో పడుకుంటానన్నారు. ధునికి దగ్గరగా వేసివున్న ఆ క్యాబిన్ ప్రవేశ ద్వారం దగ్గర తిరగలి పెట్టారు. రోజూ బాబా కాసేపు తిరగలి తిప్పి గోధుమల్ని పిండి చేసేవారు.

టేబుల్ క్యాబిన్‌లోకి మారిన రోజున బాబా గమ్మత్తైన మాట అన్నారు. "నేనిక్కడ ఇందులో 12 వందల సంవత్సరాలు వుంటాను" అన్నారు. మండలివారికి బాబా అంతర్యం బోధపడలేదు. ఆ మాట వేరే చెప్పాలా!

రెండు రోజుల తర్వాత, తిరగలి త్రిప్పుతుంటే, పిడి వూడి వచ్చింది "చూశారా! ఇది నాఖర్మ! నా అదృష్టం ఇంతే" అన్నారు. ఐతే మండలి వారు వెంటనే పిడిని తిరగలికి బిగించారు.

కాసేపయ్యాక, మెహెరాశ్రమ పాఠశాల భవిష్యత్ గురించి తర్జన భర్జన జరిగింది. మాటల సందర్భంలో బాబా అన్నారు కదా ప్రాపంచిక పరమైన చదువుకీ, విశ్వ ప్రేమ అనే ఆదర్శానికి విశిష్టత లేదన్నారు. ఏమిటీ! బాబానే ఇలా అంటున్నారా అని మండలి వారు ఆశ్చర్య చకితులయ్యారు. వాళ్ళ సందేహ నివృత్తికా అన్నట్లు, బాబా తన మాటలకి





తనే భాష్యం చెప్పారు.

"ఆధ్యాత్మిక విద్యకు చదువు అక్కర్లేదు. ఏమాత్రం చదువుకోకపోయినా నేర్చుకోవచ్చు. ఆ మహత్తర విద్యా బోధన చేయాలని వుంది. ఆధ్యాత్మిక విద్యా వ్యాప్తిని మెహెరాశ్రమ పాఠశాల ద్వారా చేస్తాను," అన్నారు.

బాబా దగ్గర వో కుక్కపిల్ల వుంది. దాని పేరు మదారి. ఉపాసినీ కానుక అది. బాబా స్థానం దగ్గరే కూర్చోని కన్పించేది. మధ్యాహ్నం భోజనానికి గంట కొట్టగానే అందరి కంటే ముందుగా మదారి హాజరయ్యేది. ఐతే, దురదృష్టవశాత్తు మార్చి 14వ తేదీన చచ్చిపోయింది. రోగం రొష్టు వచ్చి కాదు. ధుని దగ్గర రోడ్డు దాటుతుంటే, ట్రక్కు చక్రాల క్రిందపడి నలిగి పోయింది. మదారిని పాతి పెడ్తుంటే, బాబా కూడా అక్కడే వున్నారు. "వచ్చే జన్మలో మనిషిగా పుడ్తుంది మదారి. చాలా అదృష్టవంతురాలు" అని బాబా చెప్పారు.

మెహెరాబాద్‌లో గంట మ్రోగింది అంటే వంట రెడీ అని అర్థం. మరో అర్థం బాబా పిలుస్తున్నారని. తరచు బాబా మండలివారిని పిలిపించేవారు. అంటే చాలాసార్లు గంట గణ గణ మ్రోగేది. గంటమ్రోగింది అంటే వెంటనే అందరూ చేస్తున్న పని వదిలిపెట్టి బాబా సముఖానికి పరుగెత్తుకు రావాల్సిందే. అలాంటప్పుడు బాబా ఆదేశాలు ఆసక్తికరంగా వుండేవి. 'ఇదుగో, ఈ వేళ రాత్రి నాటకం చూడాలని వుంది. మంచి హాస్య సన్నివేశాలతో నాటకం వేయండి అనేవారు. ఒకోసారి క్రికెట్ ఆడుకొందాం రండి అనేవారు. ఇంకోసారి ఈ వేళ ఫుట్‌బాల్ ఆడుకొందామా అనేవారు.

**సన్యాసి భయం:**

మెహెరాబాద్‌కి వో సన్యాసి వచ్చారు. "నా పేరు నారాయణ" అన్నాడు. "నీకేం కావాలి" అని బాబా అడిగితే, "నాకు భగవత్ సాక్షాత్కార భాగ్యం కల్గించు", అని ప్రాధేయ పడ్డాడు.

"ఐతే వో పని చేయి. ఇక్కడే మెహెరాబాద్‌లో చెట్టు క్రింద కూర్చొని భగవన్నామ స్మరణ చేయి. నీ కోరిక తీరుతుంది" అని బాబా శెలవిచ్చారు. ఈ సంఘటన జరిగి అప్పుడే రెండు వారాలయింది. మార్చి 16న నారాయణ భోజనం చేస్తుంటే, ప్రక్కగదిలో మండలివారి సంభాషణ చెవిని పడింది. చెవులు రిక్కించి విన్నారు. ఒకడు సణుగుతున్నాడు. "మనం మన రక్తం త్రాగటం మొదలు పెట్టి ఐదేళ్ళయింది. భగవంతుడి అంశ కూడా కనబడటం లేదు. మరి ఆ సన్యాసి చెట్టుక్రింద కూర్చొంటే భగవంతుడు కన్పిస్తాడా? ఆర్నెళ్ళలో భగవంతుడు కనబడాలిట? ఏమో బాబు? నాకు నమ్మకం లేదు. కొంచెం కష్ట పడకపోతే దేముడు కనిపించకపోవచ్చు." ఈ మాటలు వింటూనే నారాయణకి బేజారు ఎత్తింది. "మెహెర్‌బాబాని నమ్మవచ్చా" అన్న ధర్మ సందేహం

ఎదురైంది. అంతే ఎవరికీ చెప్పకుండా మెహెరాబాద్‌నుంచి జారుకొన్నాడు. మళ్ళీ ఆ చుట్టుప్రక్కల కనిపిస్తే వొట్టు!

ఆ వేళ మధ్యాహ్నం మరో ఇద్దరు సాధువులు వచ్చారు. “మేము ఇక్కడ వుంటాం కొద్దిరోజులు. వుండనిస్తారా?” అని అడిగారు. సరే! వుండండి, అన్నారు బాబా. మర్నాడు మార్చి 17వ తేదీ హోలీ పండగ. చుట్టు ప్రక్కల గ్రామాల ప్రజలు బాబా దర్శనార్థం మెహెరాబాద్‌కి వచ్చారు. సాయంత్రం వో గంట త్రవ్వి, ధుని వెలిగించారు. కాసేపు ఆత్యా- పత్యా (బొమ్మా- బొరుసు) ఆడారు. ఆటపట్ల మండలివారు శ్రద్ద చూపకపోతే, బాబా కోప్పడ్డారు. ఆట అయినా మరో పని ఏది అయినా సరే మనస్సు పెట్టి చేయండి. ఈ విషయం మరచి పోకండి, అని హితవు చెప్పారు.

మార్చి 18న రుస్తుం, అతని భార్య, పిల్లలు ఖుస్రూ క్వార్టర్లకి మారారు. తరుచు మెహెరాబాద్‌కి రమ్మని బాబా చెప్పారతనికి. బాబా చెప్పినట్లుగా మర్నాటి నుంచి మెహెరాబాద్‌కి రాసాగాడు. పెళ్ళాం, పిల్లలని తరుచు తీసుకువచ్చేవాడు.

మార్చి 19న బోర్కర్, నగర్ నుంచి వచ్చాడు. బాబాతో చాలా సేపు మాట్లాడాడు. బాబా వూ అంటే, నగర్‌లో మెహెరాశ్రమం నడపాలని అతని కోరిక. బాబా నిర్దేశించే మార్గదర్శక సూత్రాలని తూ.చ.తప్పకుండా పాటిస్తానన్నాడు. బాబా చిరునవ్వునవ్వారు. వో సలహా ఇచ్చారు. “నౌషేర్వాన్ సాథా రాజకీయాల్లో మునిగి తేలుతున్నాడు కదా. రాజకీయాలనుంచి బయట పడేలా ఒప్పించు” అన్నారు. నీకు అసిస్టెంట్‌గా అతగాడినే వేసుకో అన్నారు.

మార్చి 20వ తేదీన బాబా, 18 మంది మండలి వారిని వెంటబెట్టుకొని అహమ్మద్ నగర్‌కి వెళ్ళారు. ‘రాయ’ అన్న ప్రేమికుని ఇంటిని పావనం చేశారు. రాయ కుటుంబీకులు బాబాకి ‘ఆరతి’ పట్టారు. ఆ సమయంలో అక్కడికి వచ్చిన షోరాబ్ దేశాయ్ బాబాని దర్శించి పులకించాడు. నవసారికి చెందిన దేశాయ్ కవి- పండితుడు. మేనల్లుడు మినూ బెహ్రం దేశాయ్‌ని వెంటతీసుకువచ్చాడు.

మినూ మరెవ్వరో కాదు, మన మన్సారీ తమ్ముడు. ఆమె బాబా దగ్గర మెహెరాబాద్‌లో వుంటే తను మాత్రం బొంబాయిలో వుండేవాడు. అలా అని అతను బాబా దూరమయ్యాడనికాదు. బాబా అంటే ఎంతో ప్రేమ, ఎంతో విశ్వాసం.

బాబా మండలి వారు మరో మూడు ఇళ్ళకి వెళ్ళారు. భావూ సాహెబ్ పంజరి, ధాకే, ఖాన్సాబా గడేకర్‌ల ఇళ్ళకి వెళ్ళి వాళ్ళతో కాసేపు గడిపారు. ఖుస్రూ క్వార్టర్లుకు వెళ్ళి అక్కడి వారి యోగక్షేమాలు కూడా కనుక్కొని మెహెరాబాద్‌కి తిరిగి వచ్చారు.

మార్చి 21వ తేదీ పార్శీలకి పండుగ . జంషెడ్-ఇ-నవరోజ్ జరుపుకొన్నారు. బాబాకి తలంటి స్నానం చేయించారు. పూలతో పూజించి ఆరతి పట్టారు.





బాబా నడుస్తుంటే వెనకాలే కదిలే వాడు షోరబ్ దేశాయ్. అతనిదో వింత అలవాటు. బాబా అడుగు ముందుకు పడగానే నేలమీద మట్టి తీసి దాచుకొనేవాడు. నేనిలాచేస్తుంటే నలుగురూ నవ్విపోవటం లేదు కదా అన్న శంక పట్టి వేదించేది. నన్ను వో మూర్ఖుడని నవ్వుకొంటున్నారేమో అని దిగులు పడేవాడు. అలా అని బాబా పాద ధూళిని సేకరించి దాచుకోవటం మాత్రం మానలేదు. బాబా ధైర్యం చెప్పారు. నువ్వు చేస్తున్న పనిలో తప్పు లేదు అన్నారు. ప్రభువు పాద ధూళికి ఎంతో మహత్తువుంది. మీరు వూహించలేరు. నా పాదాల క్రిందపడి నలిగి పోతోంది ధూళి. ఐనా అయ్యో, కుయ్యో అనదు. ఇలాగే నా పాదాల క్రింద నలిగి పోయిన వ్యక్తి ఆకాశమంత ఎత్తుకి ఎదుగుతాడు అంటే మీలో వుండే అతిశయం, గర్వం, అహంకారం అంతా ధూళిగా మారాలి,’ అన్నారు.

బాబా మాటలు షోరాబ్‌కి టానిక్‌లా పని చేసేయి. మనస్సు ఆనందంతో నిండిపోయింది. బాబా, నీ ఫోటో ఒకటి ఇవ్వవా అని అడగాలనుకొన్నాడు. కానీ బాబాని అడిగేది ఎలాగ? భయం కంటే సిగ్గు మొహమాటం అడ్డు వచ్చాయి. కానీ సర్వాంతర్యామికి తెలియనిది ఏముంటుంది. కనుక బాబానే తన ఫోటో తెప్పించి షోరాబ్‌కి కానుకగా ఇచ్చారు. “మహాప్రసాదం” అంటూ కళ్ళ కద్దుకొని ఫోటో తీసుకొన్నాడు. బాబాకి సాష్టాంగ ప్రమాణం చేశాడు. బాబా నువ్వు సర్వజ్ఞుడివి. సర్వసాక్షివి. నీ నామస్మరణలో నా శేష జీవితం గడిచిపోతే చాలు నాకు అన్నాడు. ప్రేమాశ్రువులు రాలుస్తూ.

బాబా తదాస్తు అన్నారు, నీతో ఎప్పుడూ వుంటానని షోరాబ్‌కి మాట ఇచ్చారు. షోరాబ్ సంతోషించాడు. తన స్నేహితుడి గురించి చెప్పాడు. కైకోబాద్ దస్తూరు సత్యాన్వేషి. అతనిది జొరాస్ట్రియను మతం. పైగా పురోహితుడు అని, తన స్నేహితుని వైనం చెప్పాడు. నీ స్నేహితుడు నాదగ్గరకి త్వరలోనే వస్తాడులే అన్నారు బాబా.

ఆ రాత్రి మెహెరాబాద్‌లో వో నాటకం వేశారు. ఆద్యంతం నవ్వుల హరివిల్లు ఆ నాటకం. బెహ్రం, ధాకే, పాద్రి, పెండూ, రుస్తుం, సైలర్ పాత్రధారులు. బాబాతో సహా అందరూ నాటకం చూశారు. బాగా రక్తి కట్టించారని మెచ్చుకొన్నారు.

ఫిబ్రవరి 26న బాబా నగర్‌కి వెళ్ళినప్పుడు, కాటన్ మార్కెట్టు ప్రాంతంలో వో జాగా చూసి, ఇక్కడ మెహెరాశ్రమం పెడితే బాగుంటుందన్నారు. ఆ వేళ బోర్కర్ ఆనందానికి పట్ట పగ్గాలు లేవు. దరిమిలా, మెహెరాబాద్‌లోనే బోర్డింగ్ స్కూలు పెట్టాలన్న ఆలోచన వచ్చింది. బోర్కర్‌కి సహజంగానే ఈ మాటనచ్చలేదు. నగర్‌లోనే మెహెరాశ్రమం పెట్టండని బాబాతో అన్నాడు. ఐతే, మెహెరాబాద్‌లోనే మెహెరాశ్రమం పెట్టాలన్న నిర్ణయం అందరికీ నచ్చింది. స్కూలు మెహెరాబాద్‌లో పెడితే, పిల్లలకి బాబా సాన్నిధ్యం లభిస్తుంది కదా అన్న ఆలోచన రాగానే అందరూ సరే నన్నారు.

ఈ నిర్ణయం చేసిన రోజు మార్చి 25వ తేదీ.

మెహెరాశ్రమానికి పెద్దగా బోర్కెర్‌నే వుండమన్నారు బాబా. ధాకేని ప్రిన్సిపాల్‌ని చేశారు. పిల్లల చదువు సంధ్యల పట్ల శ్రద్ధ వహించమన్నారు. పిల్లల తిండి, బట్ట, పడక చూసే పని బెహ్రాంజీకి అప్పగించారు. చదువుల విషయంలో ధాకేకి చేదోడు వాదోడుగా వుండమని విష్ణుకి చెప్పారు. అలానే బెహ్రాంజీకి కూడా సహాయపడమన్నారు. మెస్ క్వార్టర్లకి మార్చాలని నిశ్చయించారు. మరి మెస్ క్వార్టర్లలో వుంటున్న పురుషమండలి వారి సంగతి వాళ్ళ కోసం ధుని, బావిలకి దగ్గరగా కొత్త క్వార్టరు కట్టమన్నారు.

"మెహెరాశ్రమంలో చెప్పిన పని చేయడానికి మండలివారెవరైనా సందేహించినా, అనాసక్తత వ్యక్తం చేసినా సరే, మెహెరాశ్రమ విధుల నుంచి తప్పిస్తాను. వాళ్లకి మరో పని ఏదీ అప్పగించను, కానీ వాళ్ళకి రెండు పూటలా భోజనం మాత్రం దొరుకుతుంది" అని బాబా స్పష్టం చేశారు.

మెహెరాశ్రమంలో పని చేయడానికి డిగ్రీ చదివిన వాళ్ళు చాలా మంది వస్తారని చెప్పారు నగర్‌లో వున్న రుస్తుంకి కొత్త నిర్ణయం గురించి తెలీదు. పాపం అందుకని స్కూలు నిర్మాణానికి కావాల్సిన వస్తువుల్ని కొనే పనితో తలమునకలవుతున్నాడు. "మెస్ క్వార్టర్స్‌లో స్కూలు నడుపుతున్నాం కాబట్టి, స్కూలు బిల్డింగ్ వేరే అక్కర్లేదు. ఈ సంగతి రుస్తుం చెవిని వేయండన్నారు." పాద్రీని నగర్‌కి పంపారు. రుస్తుంకి కొత్త నిర్ణయం చెప్పమన్నారు.

మెహెరాశ్రమం ఏర్పాట్ల గురించి చర్చిస్తున్న రోజుల్లో చాలామందికి బాబాతో పరిచయం కలిగింది. సాన్నిత్యం ఏర్పడింది. నగర్‌లోనే ఆశ్రమం పెడితే ఎలా వుంటుందన్న ఆలోచన వల్ల బోర్కెర్, నౌసేర్వాన్ సాధే, బాబాకి బాగా దగ్గరయ్యారు.

బాబా పని విధానం అద్భుతంగా వుంటుందంటే అతిశయోక్తి కాదు. ఆయన పని తీరు చాలా మందికి ఆశ్చర్యం కల్గిస్తుంది కూడా. ఇప్పుడు మెహెరాశ్రమం సంగతే తీసుకొండి. ఆశ్రమం స్కూలు ప్రారంభిస్తున్నామని ప్రకటించగానే టీచర్లుగా పని చేయటానికి ఎంతోమంది అసక్తి చూపించారు. మేము రెడీ, అంటూ వుత్తరాలు వ్రాశారు. ఐతే వాళ్ళని ఇంటర్వ్యూకి పిలిచే ముందుగా ఇక్కడి నియమ నిబంధనలు, పాటించాల్సిన విధుల లిస్టును పంపండి అని బాబా ఆదేశించారు.

స్కూలుకి పిల్లలు అంటారా వాళ్ళు ఎప్పుడో రెడీ. మెహెరాబాద్‌లోనే ఆరుగురున్నారు. వీళ్ళు బాబు, మురళి కాలే, దత్తు యశ్వంత్ మహేందర్గే (ఇతని తండ్రి ఇక్కడే టీచరు), విటల్ ఇరానీ (పిలామాసీ కొడుకు), బబన్ షాహనే.

వీళ్ళే కాకుండా మరొక కుర్రాడు కూడా వున్నాడు రెడీగా మెహెరాశ్రమంలో చేరటానికి.

మార్చి 26వ తేదీన జొరాసుత్ర జన్మదినోత్సవం అతి వేడుకగా జరిగింది. ఆ మర్నాడు





బాబా వో మాజీ పోలీసు కూతురు పెళ్ళికి వెళ్ళాలి. మెహెరాబాద్‌కి వచ్చి బాబాని పెళ్ళికి రమ్మని ఎంతో ప్రేమగా పిలిచాడు. ప్రేమమూర్తి సరేనన్నాడు. జొరాసుత్ర జన్మదిన వేడుకల్లో పాల్గొంటూ కూడా పోలీసు వాని పిలుపు మరచి పోలేదు సరికదా, పెళ్లికి వెళ్ళాలి, నాకా సంగతి గుర్తు చేయండి, అని మండలి వారిని హెచ్చరించారు. ఏదో ఒకళ్ళతోనో ఇద్దరితోనో కాదు. మండలిలోని ప్రతి వ్యక్తికీ ఈ మాట చెప్పారు. బాబా ఆంతర్యం ఏమిటని కదూ మీ ప్రశ్న! అయితే కొంచెం వోపిక పట్టండి పాఠక మహాశయా. అన్ని వివరాలు మీకే తెలుస్తాయి.

ఈ పోలీసాయన వొకప్పుడు ధృఢకాయుడు. ఆరోగ్యం పాడైంది. కుష్టుసోకింది. జేబులో డబ్బులు గల్లంతయి కష్టాల పాలయ్యాడు. దిక్కుతోచని పరిస్థితుల్లో శంకరాచార్యుల వారిని ఆశ్రయించాడు. గాంధీ మహాత్ముని శరణు కోరాడు. ఫలితం లేక పోయింది. ఏ మాత్రం ఆసలు దొరకలేదు. ఏమీ పాలుపోని పరిస్థితుల్లో మెహెర్‌బాబా దర్శనం చేసి తనగోడు విన్నవించాడు.

"పెళ్ళి కావాల్సిన కూతురుంది. కానీ కుష్ఠురోగి కూతురుని చేసుకొనే దొడ్డ మనస్సున్న కుర్రవాడు దొరకటంలేదు" అని వాపోయాడు.

బాబా వోదార్చారు. కూతురు పెళ్ళికి సహాయం చేశారు. కట్నం కోసం కొంత డబ్బు కూడా ఇచ్చారు.

సరే, అంతటి భక్తుని ఇంట పెళ్ళికి బాబా వెళ్ళకుండా వుంటారా! 27వ తేదీ ఉదయాన్నే, మండలి వారు బాబాకి పెళ్ళి గురించి గుర్తు చేశారు. ఆరుగురు పురుష మండలి వారిని వెంటబెట్టుకొని నగర్‌లోని పెళ్ళి వారింటికి బాబా వెళ్ళారు. పోలీసాయన ఆనందం చెప్పలేం. సంతోషంతో వుబ్బితబ్బిబ్బయ్యాడు. "దేవాదిదేవా? నీకృప వల్లనే కుష్టురోగి కూతురికి పెళ్ళి జరుగుతోందీవాళ" అంటూ మనసా, వాచ, బాబాకి కృతజ్ఞతలు తెలియజేశాడు. బాబా చిరునవ్వునవ్వారు.

"కుష్ఠురోగం వల్ల వికృతంగా మారిన నీ శరీరంలో సుందరమైన ఆత్మ దాగివుంది. ఆ ఆత్మ సౌందర్యాన్ని నేను చూస్తున్నాను. నువ్వు కూడా నీ కురూపి తనం గురించి బాధపడకు. నీ ఆత్మ సౌందర్యాన్ని చూసే ప్రయత్నంచేయి. నువ్వేదేని గురించీ భయపడాల్సిన పని లేదు", అని హితువు చెప్పారు.

పెళ్లి సలక్షణంగా జరిగింది. వధూవరులని ఆశీర్వదించి బాబా, మండలివారు సాయంత్రానికి మెహెరాబాద్‌కి వాపసు వచ్చారు.

మార్చి నెలాఖరులో వో సాధువు మెహెరాబాదుకి వచ్చాడు. వయస్సులో కుర్రాడే. 'హరిద్వార్ వెడుతున్నాను. కాస్తంత డబ్బు సర్దిపెడితే ప్రయాణం సుఖంగా జరుగుతుందని' బాబాని వేడుకొన్నాడు. ఆకుర్ర సాధువుని చూడగానే బాబాకి ముచ్చట వేసింది. సాధువు

పాటించాల్సిన నియమాలని చెప్పారు.

సాధువు అంటే ఎవరో తెలుసా అని ప్రశ్నించారు. పరిపరి విధాల పరుగెత్తే మనస్సును అదుపులో పెట్టుకొని ఆధ్యాత్మిక సాధన చేసేవాడే సాధువు అని చెప్పారు. మరి నువ్వేమో నీ మనస్సుని అదుపులో పెట్టలేకపోతున్నావు కదా. హరిద్వార్ వెళ్ళి సాధించేది ఏమిటని నిలదీశారు.

"భగవత్ప్రేమలో జీవితం ధన్యం చేసుకోవాలనే హిమాలయాలకి వెళ్ళాలనుకొంటే కాలినడకన అక్కడికి వెళ్ళు. దారిలో ఎదురయ్యే కష్టాలని, సంతోషంగా, భగవత్ ప్రసాదంగా స్వీకరించు. ఈ సాధన వల్ల ప్రాపంచిక సుఖభోగాలపైకి మనస్సు పోకుండా జాగ్రత్త పడగలుగుతావు. సాధువులు ఎప్పుడూ కూడా కోరికలకి అతీతంగా వుండాలి. ఆ మేరకు శతథా ప్రయత్నించాలి.

"భగవత్ సాక్షాత్కారానికి సత్సంగ్‌ని మించిన మార్గం లేదు. సత్సంగ్ అంటే? సాధువులు, ఋషులు, మహనీయులను దర్శించటం. వారి సమక్షంలో వుండటం. నా మండలి సభ్యులకయితే భగవత్ సాక్షాత్కారం గురించి చింత లేదు. ఎందుకో తెలసా? వారికి భగవత్ సాక్షాత్కారం లభించే శుభ వేళ నిర్ధారణ అయి పోయింది. మరో మాటలో చెప్పాలంటే గడియారానికి కీ యిచ్చి, అలారం టైమ్ పెట్టేశాను. ఆ టైమ్ రాగానే, అలారం గణాగణా మ్రోగుతుంది. ఇక్కడున్నా, అక్కడున్నా, మరెక్కడున్నా, ఒకటే. అందువల్ల గడియారాన్ని అటుఇటు కదపటం దేనికి. నువ్వు సత్సంగ్‌కి వెళ్ళు. నిజమైన సద్గురువులని దర్శించు. సమయం రాగానే, భగవత్ సాక్షాత్కార వరం లభిస్తుంది. చిటికెలో జ్ఞానోదయమవుతుంది. కాబట్టి వోపిక పట్టు. సహనంగా, ఆ ఘడియ కోసం ఎదురుచూడు", అని బాబా హితవుపలికారు.

గడియారాన్ని కదల్చటం ఎందుకు అని బాబా వేసిన ప్రశ్నలో ఆంతర్యం ఏమిటి? భగవదన్వేషణలో వూరూరా తిరగటం అనవసరం. సాధకుడు ఎక్కడవున్నా, చిత్తశుద్ధితో బ్రహ్మైక్యం కోరితే ఆ కోరిక తప్పకుండా తీరుతుందని బాబా చెప్పారు.

ఆ రోజుల్లో **అన్నా 104 కాలు బాగుపడింది**. మెహెర్ కృప వల్ల నా కాలు మామూలుగా అయింది. ఇదొక అద్భుతం. బాబా చేసిన అద్భుతం అని నలుగురికి చెప్పాడు. మెహెర్‌బాబా నామ జపం చేస్తూ, నా కాలి పుండుపై వేప రసం పోసి కట్టు కట్టాను అంత పెద్దగాయం ఇట్టే మటుమాయమైంది, అని అన్నా చెప్పసాగాడు.

ఒక రోజు ఇద్దరు స్త్రీలని బాబా దగ్గరికి తీసుకువచ్చాడు. ఒకామె కుంటుతూ ఎంతో కాలంగా బాధపడుతోంది. ఆమె బాబా పాదాలపై పడి 'నా కష్టం తీర్చు, బాబా' అని వేడుకొంది. బాబా ఆమెని వోదార్చారు. 'నీరోగం నా పాదక్రాంతమైంది. బాధపడకు', అని చెప్పారు.





మర్నాడు ఆమె హాయిగా నడిచింది. అన్నాకు ధన్యవాదాలు చెప్పింది. 'నన్ను నిజమైన సద్గురువు దగ్గరకి తీసుకువెళ్ళావు. నా జీవితం సార్థకమయింది', అని అంటుంటే ఆమె కళ్ళు ఆనందంతో చెమ్మగిల్లాయి. ఈవిడతో వచ్చిన రెండవ స్త్రీ ఆర్థిక ఇబ్బందుల్లో వుంది. బాబా దర్శనం తర్వాత ఆమె కష్టాలు తీరాయి. మంచి రోజులు వచ్చాయి. ఆమె ఆనందానికీ పట్టపగ్గాలు లేవు.

ఐతే, ఇలా మరెవరూ అద్భుతాలు ఆశించి బాబా దగ్గరకి రాలేదు. ఇందుకు కారణం కూడా బాబానే.

అద్భుతాలని ఆశించే వాళ్ళని తన దగ్గరకి తీసుకు రావద్దని బాబా అన్నారు ఆదేశించారు. 'అద్భుతాలు చేసే పని సాధువులది. ఋషులది. ఇది నాపనికాదు' , అని స్పష్టం చేశారు. **(సశేషం)**

# జీవిత - వార్షిక సభ్యత్వం

1. మెహెర్‌బాబా పత్రిక జీవిత సభ్యత్వం రూ. 1000/- (వెయ్యి రూపాయలు)
2. రెండు దఫాలుగా కూడా రూ.500/- చొప్పున చెల్లించవచ్చు.
3. ఏదేని కారణాలచేత మీరు చెల్లించిన జీవిత సభ్యత్వం వాపసు కోరిన ఎడల తక్షణమే వడ్డీ లేకుండా తిరిగి పంపగలమని హామీ.
4. వార్షిక సభ్యత్వం రూ.100/-
5. మీరు పంపే నగదు పోస్టలు మనీ ఆర్డర్ ద్వారా పంపితే ఉభయకుశలోపరి.

   మీకు పోస్టలు శాఖవారి రశీదు లభిస్తుంది.

బ్యాంకు డ్రాఫ్టు లేదా బ్యాంకు చెక్కు ద్వారా పంపగోరు వారు శ్రీమతి నిర్మలాదేవి, హైదరాబాద్ పేరున పంపగలరు.

మాకు అందిన జీవిత సభ్యుల వివరాలు ప్రతి నెలా పత్రికలో ప్రచురిస్తున్నామని గమనించగలరు

మా అడ్రస్సు- ఎడిటర్, మెహెర్‌బాబా, యాప్రాల్, ప్లాట్ నెం.32, జె.జె. నగర్‌కాలనీ, సికింద్రాబాద్-500 0 0879, -040-27860079, మొబైల్- 99595-53218.

# బాటసారులు

నాగపట్నంలోనే బాబా చెప్పినదానికంతయు అతడంగీకరించి, బెంగుళూరు వెళ్ళుటకు ఒప్పుకొనెను. బాబా, శిష్యులు చట్టిబాబాను తీసికొని రెండు కారులలో తంజావూరు బయలుదేరి సాయంత్రమునకు అక్కడకు చేరుకొని ఒక ధర్మశాలలో బస చేసిరి. రాత్రి చట్టిబాబాకు ఏమియూ తోచలేదు. రెండు గంటలకు ఆకలిగానున్నదని చెప్పెను. బాబా ఆజ్ఞమీద అప్పటికప్పుడు కాకా వంటచేసి వారివద్దనున్న పదార్థములతో భోజనము పెట్టెను. భోజనమయిన తరవాత ఆ చికటిలోనే షికారు పోవలెనని చెప్పగా చట్టిబాబా ఓల్‌కేరా వాతా కూడా వెళ్ళెను. నాలుగు గంటల సేపయినా వారిద్దరూ తిరిగి రాలేదు. కాని ట్టి బాబా విరామములేకుండా నగర వీధులలో తిరుగుచున్నట్లును, ధర్మశాలవైపుకి ఒక్క అడుగయినా వేయటలేదని ఒక చీటీ వ్రాసి బాబాకి ఎవరిచేతనో పంపెను. వెంటనే కాకా ఒక టాక్సీ వేసుకుని వెళ్ళి ఎంత బ్రతిమాలినా చట్టిబాబా తిరిగి ఇక్కడికి వచ్చుటకు నిరాకరించెను. వారిద్దరు ఆ ముదుసలితో కొన్ని మైళ్ళు నగరమునందలి ఇసుక సందులను, "మెరకవీధులను" దాటి పరబాహ్య ప్రదేశమునకు వెళ్ళిరి. అక్కడికి వెళ్ళి చట్టిబాబా ఇంక నడవలేక నీరసముచే రోడ్డు ప్రక్కన కూర్చుండెను. ఎందుకోగాని జాల్‌కి అతనితో అంత వరకు వచ్చినందుకు కూలి అని పది అణాల డబ్బులు యిచ్చెను. కాకా అప్పటికి విసిగిపోయి, వళ్ళంతా దుమ్ము కొట్టుకొని, ఇంక ఇలా కాదనుకొని చట్టిబాబాతో ఆయనను ఏమైనాసరే తనతో బెంగుళూరు తీసికొని పోవుదునని రోడ్డుప్రక్కన అక్కడమాత్రము అతనిని వదలి వెళ్ళనని చెప్పివేసెను. దానితో ఆతని మొండితనము వదలగా చట్టిబాబాను ఒక కారులో కూర్చోపెట్టి ఎలాగయితేనేమి ధర్మశాలకి మరల తీసుకుని వచ్చిరి.

చట్టిబాబా వచ్చేలోపున ఈ విరామ అవకాశమును తీసికొని బాబా ఆరవ భూమికలో ఉన్న అబ్దుల్‌ఖాదర్ జిలానీ అనే మస్తునుచూచి అతనితో కొంచెము సేపు గడిపి తిరిగి చట్టిబాబా పునరాగమనము కొరకు వేచియున్నారు.

రిఃచట్టిబాబాను ధర్మశాలకు తీసికొనిరాగానే 50 బాల్చీల నీళ్ళతో బాబా ఆయనకు స్నానం చేయించిరి, తరువాత భోజనము పెట్టిరి. చట్టిబాబా బాబాతో గడిపిన కాలమునందు వారి కార్యక్రమమునందు విశేషముగా నీళ్ళతో స్నానము చేయించుట ప్రధానమైన లక్షణముగా నుండెడిది. దానికి ప్రారంభం ఈ తంజావూరు ధర్మశాలలోనే జరిగినది.

తంజావూరునుంచి అందరూ తిరుచునాపల్లి వెళ్ళి అక్కడ యూసఫ్‌ను తీసుకొని బెంగుళూరుకి బయలుదేరిరి. ఒక చిన్న మూడవతరగతి పెట్టెలో అంతా ఎక్కి కూర్చొనిరి. మార్గమధ్యమున ఒక స్టేషన్‌లో, రైలు వారి నిబంధనలు ఎలా వున్నప్పటికీ, చట్టిబాబాకు ఆ పెట్టెలోనే బాగా నీళ్ళు పోసి స్నానం చేయించిరి.

ఒక స్టేషన్‌లో చాలా గంటలు గడపవలసి వచ్చినది. అక్కడొక ఉల్లాసకరమైన సంఘటన జరిగినది. రైలు చాలా సేపుండును గనుక బాబా ఊరిలోని మస్తులకొరకై వెళ్ళియుండిరి.





మిగిలినవారు చట్టిబాబాతో భోజనము చేయవలయునని సంకల్పించిరి. భోజనము రాగానే ప్లాట్‌ఫారంమీద అందరును కంచములు పెట్టుకుని కూర్చుండిరి. చట్టిబాబాను వడ్డించమనినచో బాగుండునని ఆయనను భోజనము పెట్టమనిరి. ఆయనకూడా కూర్చొనెను.

పుల్లని రసపదార్థం ఒకటి దాక్షిణాత్యులకి చాలా యిష్టం. చింతపండు పులుసులో ఘాటుగా మసాలా దినుసులువేసి తయారుచేస్తారు. దానినే రసం – చారు అంటారు. దక్షిణాది బిడ్డ గనుక చట్టిబాబాకు రసం చాల యిష్టం. అన్నము పప్పు కూరలు పూరీలు ఆయన ముందుంచబడినవి. అవన్నియు పరీక్షించి చూచెను. ఇంకో గిన్నెనిండా రసముండుట గమనించెను. వారందరికీ వడ్డించేముందు వారికేసి చూచి నవ్వుతూ ఆ చారు గిన్నెను తనకు వెనుకవైపున ఇతరులకు అందకుండా ఉంచెను. మిగిలినవన్నియు తనకు, తతిమ్మా మండలివారికి వడ్డించి వెనుక నున్న రసం గిన్నెను తీసుకుని అందరిని చూచి తిరుగ నవ్వుచు చేతిలో గిన్నెనెత్తి గొంతులో పోసుకుని ఆ గిన్నె ఖాళీచేసి వైచెను. దానితో చాలా తృప్తి కలిగినట్లున్నది. మరల నవ్వి భోజనమునకుపక్రమించెను. మిగిలిన పదార్థములన్నియు అందరకును సమానముగా పంచబడెను.

వినోదము కలిగించు చిన్న పిల్లలకుండే స్వార్థము, అప్పుడప్పుడు మెరుపులా వచ్చే ఆ కోపము, తియ్యని అతని స్వభావమునకు కొంచెము కారం పాలు కలిపినట్లుండి చట్టిబాబాను ప్రేమాస్పదుడుగాను భంకరుడుగాను రూపొందించెను.

వీరంతా బెంగుళూరు తిరిగివచ్చిన తరువాత చట్టిబాబాకు ప్రత్యేక మస్తు ఆశ్రమంలో బస ఏర్పాటు గావించబడెను. అప్పటినుంచీ ఆయనకు క్రమమైన స్నానము, భోజనము లభించుట ప్రారంభమయ్యెను. ప్రతిమారు స్నానము చేయించుట ఒక అద్భుతమైన కలాపము. ఇందుకు సుమారు 50 బాల్చీల నీరు వాడబడును. భారతదేశ విధానము ప్రకారము ఒక చిన్న గదిలో స్నానము చేయునాతడు నేల మీద కూర్చొనును. మీద పోసుకొను నీరు ఏటవాలుగానున్న నేలమీద నుంచి త్వరితముగా తూములోనుంచి బయటకు పోవును. బాల్చీలోనుండి ప్రక్కనున్న చెంబుతో ముంచి నీరు పోసుకొనును. తానే సబ్బుతో రుద్దుకుని అదంతా చెంబులో నీటితో కడుగుకొనును. పార్థకమైన యీ పురాణ పద్ధతినే బాబా మస్తును స్నానము చేయించునపుడు వాడుచుండును. చట్టిబాబావంటి మస్తు విషయములో మాత్రము మడుగు అన్న మాటలేదు. అదొక్కటే భేదము బాబా అతనికి సబ్బుపట్టించి నీళ్ళతో కడిగితేను, నీరు తెచ్చేవారు, సబ్బు, తువ్వాలు, పొడిబట్టలు అందించే వారు మాత్రల చుట్టూ వుందురు. ఆ మస్తుకు బాబా నీళ్ళుపోసి స్నానం చేయిస్తే ఇతరులు అతని శరీరమును తుడిచి దుస్తులు తొడిగింతురు. మామూలు నివాస గృహమందున్నట్లు స్నానాలగదిలో చిన్న దీపముండుననిగాని, వారు చూపే శ్రద్ధ ఉత్సాహము చూచినచో ఆస్పత్రిలో శస్త్రచికిత్స (ఆపరేషన్) జ్ఞాపకమునకు వచ్చును. ఇక్కడ రోగికి అనగా స్నానము చేయునతనికి– అసలే అతడు మస్తు గనుక– వేరే మత్తుమందు అక్కరలేదు. సహాయం చేసేవారు నిస్వార్థంగాను సాంకేతికంగాను వారి వారి పనులలో నిమగ్నమయివున్నారు.

(సశేషం)

## మా మాటలు

### వివాహం

నారోజు జయలక్ష్మి- లక్ష్మీనరసింహారావు గారి కనిష్ట పుత్రిక చి॥ల॥సౌ॥ మెహెర్ దివ్య వివాహము చి॥ కృష్ణమోహన్‌తో 23.3.2008 ఆదివారం రోజన ఉదయం గం॥9-52 ని॥లకు ఎస్.బి.ఎస్. ఫంక్షన్ ప్యాలెస్, ఉమెన్స్ కాలేజ్ రోడ్, కాశ్మీర్‌గడ్డ, కరీంనగర్ లో ఏర్పాటు చేసినట్లు ఆహ్వానం పంపారు.

### మెహెర్ చేతన వివాహం

చి॥ల॥సౌ॥ మెహెర్ చేతన వివాహము చి॥ సుబ్రహ్మణ్యం మణి కుమార్‌తో 21.3.2008 శుక్రవారం రా॥ 8.08 ని॥లకు హైదరాబాద్‌లోని పింగళి వెంకట్రామరెడ్డి కళ్యాణ మండపంలో ఘనంగా జరిగినట్లు బాబా ప్రేమికులు తెలిపారు.

కోఠి సెంటర్ వ్యవస్థాపకులు శ్రీ నోరి ప్రకాశరావు గారి మనుమరాలు- శ్రీమతి& శ్రీ నోరి రామసుబ్బారావు గారి కుమార్తెగా చి॥ల॥సౌ॥ మెహెర్ చేతన స్థానిక బాబా ప్రేమికులందరికీ సుపరిచితురాలే!!

### వివాహం

చి॥ లక్ష్మణ్ వివాహం చి॥ల॥సౌ॥ స్రవంతి తో 22.3.2008 శనివారం రోజన ఉదయం గం॥ 10-01 ని॥లకు టుబాకో అసోసియేషన్ కళ్యాణ మండపము , విజయలక్ష్మి థియేటర్ దగ్గర, గుంటూరులో జరుపుతున్నట్లు తవ్వా హరగోపాల్, అనూరాధ ఆహ్వానం పంపారు

### వధువు కావలెను

పేరు: ఎన్. శ్రీనివాస్ కిరణ్ కుమార్, వయస్సు: 32 సం॥, ఎత్తు : 5'10 (175 cms, చామనఛాయ, తెలగకులము, పైడపాల గోత్రము, చదువు: 10వ తరగతి, వృత్తి: వ్యాపారము, ఆదాయం: నెలకు సుమారుగా రు.5000/- గల వరునకు అదే కులమునకు చెందిన బాబా ప్రేమికుల కుటుంబం నుండి తగిన వధువు కావలెను. ఫోన్: 93913-78437/ 08942-224795.

### రాజమండ్రి

అవతార్ మెహెర్‌బాబా రాజమండ్రి సెంటర్ భవన నిర్మాణానికై బాబా ప్రేమికులు 210 చ॥గజాల స్థలాన్ని సేకరించడమైంది. ఈ స్థలంలో స్థానిక సెంటర్ నిర్మాణానికై ప్రయత్నం కొనసాగుతోంది. ఈ సందర్భంగా, బాబా ప్రేమికులు భవన నిర్మాణానికై





విరాళములు "అవతార్ మెహెర్‌బాబా రాజమండ్రి సెంటర్" పేరున C/o ట్రెజరర్, కె.వి.శ్యాంబాబు, మెహెర్ కృప, ఏనుగు గుమ్మాలవీధి, రాజమండ్రి- 533101, ఫోన్-9849273575 పంపవల్సిందిగా కోర్తున్నారు.

### నివగాంలో

అవతార్ మెహెర్‌బాబా 114వ జన్మదినోత్సవ వేడుకలు 25.2.2008న స్థానిక అవతార్ మెహెర్‌బాబా కేంద్రం నివగాంలో ఎంతో వేడుకగా నిర్వహించడమైనది.

ఉ॥ 5 గం॥ నుండి ప్రభుస్తుతి, ప్రార్థనలు, 5.15 ని॥ జన్మకాలహారతి సంకీర్తనలు నగర సంకీర్తన, బాబా వారి సత్యప్రేమ సందేశములు, నామస్మరణ 11 గం॥ లకు స్థానిక మండల వైద్యాలయంలో రోగులకు పండ్లు పంచడమైనది. సాయంత్రం 6.30 గం॥ నుండి 8 గం॥ వరకు భజన సంకీర్తనలు నామస్మరణ, హారతి, ప్రసాదవతరణతో కార్యక్రమము ముగించడమైనది. - పి.వెంకట్రావ్

### శ్రీకాకుళం జిల్లాలో

అవతార్ మెహెర్‌బాబా 114వ జన్మదినోత్సవ వేడుకలు 25.2.2008న జి. సిగడాంలోని పట్టుశాలివీధిలో ఉన్న అవతార్ మెహెర్‌బాబా సెంటర్‌లో సోమవారం మెహెర్‌బాబా జన్మదిన వేడుకలు వైభవంగా నిర్వహించడమైంది. ఉదయం ప్రార్థనలు, మెహెర్‌బాబా చిత్రపటంతో వీదుల్లో ఊరేగింపు ప్రేమిక బృందం ఆధ్వర్యంలో జరిగాయి. అనంతరం సర్పంచ్ డి.సావిత్రమ్మ సప్తవర్ణ పతాకావిష్కరణ చేశారు. ఈ సందర్భంగా పలువురు వక్తలు బాబా ప్రేమ సందేశాలను వివరించారు. అనంతరం అనేక మందికి అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షుడు డి.ఆర్.కె. గోపాలరావు, ఉపాధ్యక్షుడు చిట్టిబాబు, కార్యదర్శులు గోవిందరావు, నారాయణరావు తదితరులు పాల్గొన్నారు.

### మెహెర్‌స్థాన్ కొవ్వూరు- గెస్ట్‌హౌస్ నిర్వహణ

పశ్చిమగోదావరి జిల్లా కొవ్వూరులోని మెహెస్థాన్‌కు విచ్చేసే బాబా ప్రేమికుల సౌకర్యార్థం సుమారు 38 లక్షల రూపాయల వ్యయంతో పెద్దఎత్తున విశ్రాంతి భవనం, గ్రంథాలయ నిర్మాణం చేపట్టిన సంగతి పాఠకులందరికీ తెలుసు.

ఎన్నో వ్యయ ప్రయాసలకోర్చి నిర్మించిన ఈ భవన నిర్వాహణకు ప్రతినెలా కనీసం ఐదు వేల రూపాయలు అవసరమౌతాయి. ఇందుకుగాను కొంత మూలధనాన్ని సేకరించి, బ్యాంకులో డిపాజిట్ చేసి, వడ్డీ రూపేణా వచ్చే ఆదాయాన్ని ఈ భవన నిర్వహణకు ఉపయోగించాలని సభ్యులు నిర్ణయించారు. బాబా ప్రేమికులు ఈ విషయమై తగు

ఆలోచన చేసి సహకరించాలని శ్రీ వై.ఎస్.రావు, కార్యదర్శి & కోశాధికారి, మెహెరస్థాన్ ధర్మశాల సొసైటీ, కొవ్వూరు, కోరుతున్నారు. ఫోన్- Meherabad (R) 0241-2548937) (R) 08813-231867 ( Kovvur) (984811167) మీరు పంపవల్సిన నగదు పై అడ్రస్సుకు పంపవలెనని ఆయన అన్నారు.

## గుంటూరు కేంద్రంలో 44వ వార్షికోత్సవము

గుంటూరు కేంద్రం లో 44వ వార్షికోత్సవము ది.1.03.2008 సాయంత్రం నుండి రా॥ 9.30 గం॥ల వరకు నృత్యగాన సమ్మేళనంతో ఉత్సాహ భరితంగా జరిగింది. కార్యదర్శి శ్రీ ఎం.శ్రీరామమూర్తి నగర సంకీర్తన ముందుండి నడిపించారు. శ్రీరంగబాబు స్టేజి అలంకరణ, శ్రీకనకయ్య గారు వార్షికోత్సవ కార్యక్రమాన్ని నడిపించారు. ఏలూరు (తంగెళ్ళమూడి) నారాయణ పబ్లిక్ స్కూల్ డైరెక్టర్ శ్రీనల్లా వేణుగోపాల రావు 30 మంది బాలబాలికలతో వచ్చి శ్రీ బి.వి.సుబ్బారావు, సత్తెనపల్లి రాజ్యలక్ష్మి గార్ల పాటలకు, అలాగే, కాకినాడ మల్లిక్, శ్రీనల్లవేణుగోపాలరావు, ఆలాపించిన పాటలకు 5 నుండి 12 లోపు వయస్సుగల, బాలబాలికలు కదు హృద్యంగా నృత్యం చేశారు. ప్రతి పాటకు ముందు శ్రీ బి.వి.సుబ్బారావు ఆ పాటలోని బాబా తత్వాన్ని వివరిస్తూ భావస్ఫోరకమైన వ్యాఖ్యానాన్ని అందించారు. ప్రముఖ నృత్యకళాకారులు శ్రీ కేదార్‌నాథ్ స్త్రీ వేషంలో "మానవ జీవితము బుద్బుదము - ఈ నరజన్మము నాటకము "క్షీరసాగర మధనం" (బి.వి. సుబ్బారావు రాసిన పాట), నృత్యం చేసి ప్రేక్షకులను మంత్రముగ్ధులను జేసారు. శ్రీ బి.వి సుబ్బారావు. శ్రీమతి చలసాని పద్మావతి సంయుక్తంగా కళాకారులకు బాబా చిత్రపటాలను మెమెంటోలుగా అందజేశారు.

## గుంటూరు సెంటర్ ఎన్నికలు

ది. 2.3.2008 ఆదివారం ఉ॥ 10 గం॥లకు అవతార్ మెహెర్‌బాబా గుంటూరు కేంద్రం సర్వసభ్య సమావేశం జరిగింది.

నూతన కార్యవర్గ సభ్యుల్ని ఏకగ్రీవంగా ఈ క్రింది వారిని ఎన్నుకున్నారు.

1. అధ్యక్షుడు : శ్రీ బి.రామకృష్ణయ్య (హైదరాబాద్)
2. ఉపాధ్యక్షుడు : శ్రీ కె.కనకయ్య
3. కార్యదర్శి : శ్రీ ఎమ్. శ్రీరామమూర్తి
4. సంయుక్త కార్యదర్శులు: 1. శ్రీమతి బి. రాజేశ్వరి
   2 శ్రీ డి. రంగ బాబు





5. కోశాధికారి : శ్రీ బి.డి.నరసింహరావు
6. కార్యనిర్వాహక సభ్యులు: 1. ఎ.జనార్ధనరావు (నిజామాబాద్)
   2. కె రామారావు
   3. టి. హరగోపాల్
   4. వి. నాగేశ్వర రావు
   5. బి. శ్రీనివాసరావు

సమావేశము మ.1.00 గంటకు ముగిసినది.

# SPIRITUAL INDIA

-బి.క్రిష్ణయ్య

ప్రముఖ ఆధ్యాత్మిక సంస్థ పిరమిడ్ స్పిరిచ్యువల్ సొసైటీ ఇండియా, "శ్వాసద్వారా" ధ్యానాన్ని, శ్వాసపై మనస్సును కేంద్రీకరించి ధ్యానించడం పై బహుళ ప్రయోగాత్మకంగా నిరూపించారు.

"పిరమిడ్ సోసైటీ" అను సంస్థను స్థాపించారు. వీరికి మార్గదర్శకుడు, ఆధ్యాత్మిక గురువు "శ్రీ బ్రహ్మర్షి పత్రిజీ" వీరు పిరమిడ్ ఆకృతిలో తమ నివాసాలపై కొన్ని కట్టడాలను నిర్మించి వాటి క్రింద ధ్యాన ముద్రను వేసి శ్వాసను కేంద్రీకరించి, మనస్సును భగవంతునిపై లగ్నము చేయు ప్రక్రియను ముఖ్యముగా కర్ణాటక, ఆంధ్రప్రదేశ్‌లో విస్తృత ప్రచారం చేస్తున్నారు.

వీరు "స్పిరిచ్యువల్ ఇండియా" పేరిట, ద్వైమాసిక పత్రిక ప్రచురిస్తున్నారు.

శ్రీమతి బి. నాగలక్ష్మి సంపాదకత్వంలో (12-2-834/1, గౌతమీ మోడల్ స్కూలు ఎదురుగా, శ్రీరాంనగర్, మెహిదీపట్నం, హైదరాబాద్-20, ఫోన్: 040-66683511) ఆకర్షణీయంగా ఈ పత్రికను ప్రచురిస్తున్నారు.

ఈ ప్రచురణలో భాగంగా, మే-జూన్ 2006 సంచికలో అవతార్ మెహెర్‌బాబా, ఆయన సందేశాలు గురించి చక్కని ఫోటోలతో ఎంతో వివరంగా ప్రచురించారు.

ఆసాంతం అవతార్ మెహెర్‌బాబా పత్రికలా ప్రచురించిన సంపాదక వర్గానికి-ధన్యవాదాలు. పత్రికలో ముందుగా, సంపాదకురాలు శ్రీమతి నాగలక్ష్మి అవతారుడ్ని స్తుతిస్తూ,

Hail unto the Land of Spiituality అని ఇలా అన్నారు.

బాబా గురించి ఈ విధంగా ప్రస్తుతించారు.

Meher Baba...... one great modern Sage of India

Meher Baba...... one great modern God- Man of India

Meher Baba...... one great modern Spiritual Scientist of India

* * *

Hail - unto- the band of .. Sages!

Hail - unto- all - God Men !

Hail - unto- Meher Baba

Hail - unto - the Land of - India!

ఈ పత్రిక ప్రచురణ ఇంగ్లీషులో వుంది.

కాగా, పత్రికలో ప్రచురించిన అంశాలు ఇలా వున్నాయి.

1. Hail unto the Land of Spirituality (By B. Nagalakshmi)
2. Meher Baba a Biography
3. Meditation
4. Karma Yoga
5. the Man God
6. Astral Jouneys "The Occult Experience"
7. "Male ... Famale Incarnation"
8. Re incarnation- Karma
9. You are Infinite
10. The Seven Realities
11. Jamshed is not dead.
12. I am God.
13. Universal message
14. Spiritual Advancement

సుమారు 60 పేజీలలో ప్రముఖ వారపత్రికల మాదిరి సైజులో గల ఈ ప్రచురణ బాబా ప్రేమికులందరూ అందుబాటులో లభించితే ఒకసారి చదవగల్గితే బాగుంటుంది. లేదా మరిన్ని వివరాలకు బి. క్రిష్ణయ్య, ప్లాట్ నెం.71, వాహినీనగర్, సిక్ రోడ్డు, సికింద్రాబాద్ -500009, ఫోన్- 040-27897163, 9908210580 krishna_budde@ yahoo.co.in సంప్రదించగలరు.





# నిజామాబాద్ గోష్ఠి

-పి.ఎస్.కె. శర్మ

2008 మార్చి 8న నిజామాబాద్‌లో అవతార్ మెహెర్‌బాబా సెంటర్‌లో నవ మానవాళి ఆవిర్భావం, - అవతారుని పాత్ర- అనే అంశంపై గోష్ఠి నిర్వహించారు. మెహెరాబాద్ నుంచి మెహెర్‌బాబాతో అత్యంత సన్నిహిత సంబంధం వున్న డా॥ గాడేకర్, మాజీ వైస్ ఛాన్సలర్ ప్రధాన వక్తగా ప్రసంగించారు.

గోష్ఠిని ప్రారంభిస్తూ, శ్రీ బి. రామకృష్ణయ్య "దివ్య ప్రేమ- జీవితంలోని అన్ని రంగాలలో శాంతి, సంఘీభావం, ఆనందం యిస్తుంది. పవిత్రతలో కూడిన అందంతో ప్రకాశిస్తుంది. మాయా ప్రపంచంలోని ద్వంద ప్రవృత్తులకు బలికాకుండా కాపాడుతుంది. వ్యక్తిగత జీవితాన్ని దివ్య ప్రణాళికతో జోడించేవానికి సంతోష ఆనందములకు తోడు మానవాళికి క్రొత్తశకం ప్రారంభానికి తోడ్పడుతుంది. మాయను అధిగమింపచేసి దివ్య జ్ఞానాన్ని విడుదల చేస్తుందని ఆయన అన్నారు.

శ్రీ గాడేకర్ మట్లాడుతూ "మిమ్మల్ని చూస్తే ఎంతో సంతోషంగా ఉంది. అని (ఒకే ఒక్క వాక్యంలో తెలుగులో చెప్పి సభికులను చప్పట్లు కొట్టేటట్లు చేశారు. బాబా- "ఆంధ్రా నా హెడ్ అంటూ ఉండేవారు. ఆంధ్రాలో ధారా అను మాట వస్తుంది. అంటే Flow of Love ప్రేమ ప్రవాహం Realign చేస్తే Radha (Mehera) అనిపిస్తుందంటూ, ఆంధ్రాలో Unique Love ఉందని అన్నారు.

నిజామాబాద్‌లో ప్రేమ అనే జెండా కొండపైన సెంటర్‌లో మెహెరాబాద్‌లో మాదిరి ఉందని, కొండ క్రింద పూనాలో మాదిరిగా నిజామాబాద్ సెంటర్ ఉందని గాడేకర్ అన్నారు. ప్రస్తుత యుగంలో (Cycle of ages) లో బాబాది ఆఖరి అవతారం అన్నారు. అదే సనాతనుడు అభ్యుద్ధానమదర్మనం, సంభావామి యుగే యుగే అన్నట్లు, ఉగ్రవాదం ఒక్క ప్రక్క, హింస, మత రాజకీయం, స్వార్ధం ఒక ప్రక్క ఉన్న తరుణంలో సరియైన సమయంలో బాబా అవతరించాడన్నారు. బాబా గురించి ఎంత చెప్పినా తక్కువ అవుతుందని, బాబాలో అనంత శక్తి, అనంత ఆనందం ఎప్పుడూ కనిపిస్తూ ఉంటాయన్నారు. బాబా స్వయంగా చెప్పిన పర్వద్విగార్, పశ్చాత్తాప ప్రార్ధనలు బాబా మన మధ్య ఉన్నట్లు అనుకొని చేస్తూ ఉంటే చాలా సహాయంగా ఉంటుందన్నారు.

మన ప్రేమ స్థాయి బాబాకి మాత్రం తెలుస్తుంది. మరెవ్వరికి తెలియదు. ఈ సందర్భంగా దౌలత్ సింగ్, మనోహర షాకే, IFS Officer కథలు చెప్పారు. బాబా "నేను ఆనంత ఆనందాన్ని, Infinit Bliss కనుక Don't Worry అనేవారని, బాబా మాటలుగా శ్రీ గాడేకర్ గుర్తు చేసారు.

**కంకల్ (నిజామాబాద్ జిల్లా)**

కంకల్ సెంటర్ 27వ వార్షికోత్సవం 9.3.2008 ఆదివారం వైభవంగా జరిగినది. సహవాస్ జరిగింది. డా॥ గాడేకర్ Ex VC ముఖ్య అతిథి. శ్రీ రాఘవరెడ్డి కార్యక్రమం నిర్వహించారు. కంకల్, నిజామాబాద్, వర్ని, సెంటర్ల ప్రేమికులు భజనలు చేశారు.

శ్రీ మంత్రవాది శ్రీరామమూర్తి మాట్లాడుతూ "అవతారుని యుగంలో మనం ఉండటం అదృష్టం అన్నారు. బాబాని 100% నమ్మితే మనకి ఉన్నతస్థితి వస్తుందన్నారు".

శ్రీ గాడేకర్ మాట్లాడుతూ మెహెర్‌బాబా సనాతనుడు, మిమ్మల్ని చూస్తుంటే చాలా సంతోషంగా ఉందని హర్ష ధ్వానాల మధ్య తెలుగులో రెండు మాటలు చెప్పారు.

భగవంతుడికి తుది–మొదలు లేదు. వినయంతో అర్పన అయితే – మన బాధ్యతలన్నీ ఆయన తీసుకుంటాడన్నారు. చిన్నప్పుడు బాబాని చూశాను. ఆయన వడిలో ఆడుకున్నాను వినయంతో శరణాగతిఅయి బాబాకి నచ్చినట్లు మనం జీవితం సాగించాలి. మనకి నచ్చినట్లు కాదు. ఆ రకంగా మండలి సభ్యులను ఏ రకంగా మలచుకున్నారో గమనించండి. 1950లో బాబా మా తండ్రి గారికి భవ శిఖామణి అని పేరు పెట్టారు. ఎందుకంటే ఎంతో మందిని బాబావైపు ఆయన మరల్చాడని డా॥ గాడేకర్ అన్నారు.

బాబా సర్వజ్ఞుడు. సర్వం తెలుసు. వినయంగా ఉంటే మన సంస్కరాల నిర్మూలనకు సహాయం చేస్తాడు. అవసరం అయితే తానే భరిస్తాడు. ఈ సందర్భంగా బ్రాహ్మణుడు బాబాని ధిక్కరించి, జూదరి, వ్యభిచారై, భ్రష్టుడైన కథను గురించి చెప్పారు.

1955 లో నేను M.Sc లో ప్రథమ శ్రేణిలో నెగ్గినపుడు, నా ప్రేమలో కనీసం III Class లో నెగ్గు అని బాబా అన్నారు. విదేశాలకు పై చదువులకు వెళ్ళేటప్పుడు, USA లో అన్ని బాబా సెంటర్లకు వెళ్ళమని ఆదేశించారు. తాను కూడా ఈ మేరకు ఉత్తరం రాస్తానన్నారు. వాళ్ల ప్రేమను చూడమన్నారు. మనవాళ్ళు, మేమే గొప్ప అనుకుంటుంటారు అలాగే, బాబా నాకు కొన్ని ఆదేశాలు యిచ్చారు. 1. పొగ త్రాగవద్దు. 2. మద్యం ముట్టవద్దు 3. పరస్త్రీతో సంబంధం వద్దు, అని ఆదేశించారు. విదేశాల్లోని క్రొత్త వాతావరణంలో బాబాని తలచుకుంటూ, జాగ్రత్తగా వెళ్లిన పనిని పూర్తి చేసుకున్నానని గాడేకర్ అన్నారు. మనం ఎక్కడికి వెళ్ళినా బాబాని మనతో తీసుకెళ్ళాలి, Baba as a constant companian అని శ్రీ గాడేకర్ హితవు పలికారు.

చక్కని కథలు, అనుభవాలు ఎన్నో చెప్పారు. పూనా గురుప్రసాద్ గురించి, బరోడా మహారాణి శాంతాదేవి గురించి అనేక విషయాలు చెప్పారు.





# మెహెర్‌బాబా శతకము

**– సామల రాజమల్లయ్య (సిరిసిల్ల)**

అమనస్కయోగము నందించి జనులకు
నన్యజీవన యాత్ర నడపినావు
" ఏ సనాతనుడను" ఎరుగుడు మీరంచు
ఎలుగెత్తి చాటిన ఈశ్వరుడవు
బంటును నాప్రియ భక్తవరుల కంచు
అభయంబొసంగిన ఆప్తుడీవు
బోధజేయగ నేను భువికి రాలేదంచు
మేల్కొల్పబూనినమెహెరుడవు
ఈవె సకల చరాచర సృష్టి ప్రభువు
ప్రేమ మూర్తీభవించిన ప్రియతముడవు
మధురమంజుల మోహన! మౌనభాష!
స్నిగ్ధ దరహాస! మెహెరుబా! చిద్విలాస!

సీ॥ మరిపింతు విహమును మురిపింతు వాముష్మి
కానందడోలికలందు మమ్ము
కనిపింతు వెదయందు వినుపింతు వోంకార
నినదంబు వీనుల కనవరతము
హసియెంతు వెప్పుడు అందితు వద్వైత
బోధామృతంబును బోద్ధరీతి
కరుణింతు వార్తుల కలిగింతు హత్మ– జా
గృతి వైభవమ్ము మాహితము గోరి
ఆత్మ సంతతి నెప్పుడు నాదుకొనగ
ఇట్టు లెన్నియో రీతుల నీశ! జగతి
మధురమంజుల మోహన! మౌనభాష!
స్నిగ్ధ దరహాస! మెహెరుబా! చిద్విలాస! –సశేషం

## వెయ్యి రూపాయలు - జీవిత సభ్యత్వం
## 2008 మార్చి నెలలో పంపిన వారి వివరాలు

| నెం. | తేది | పేరు, ప్రాంతము | చెల్లించిన సొమ్ము |
|---|---|---|---|
| 1. | 25.03.2008 | టి. ఈశ్వర రావు, విశాఖపట్నం | రు. 500.00 |
| 2. | 25.03.2008 | జి.సీతారామ్ రాజు, భీమవరం, | రు. 1000.00 |
| 3. | 26.03.2008 | పి. చక్రధరస్వామి, హనుమకొండ | రు. 500.00 (2వ విడత) |
| 4. | 27.03.2008 | టి. భారతి, గరివిడి, విజయనగరం జిల్లా | రు. 1000.00 |
| 5. | 30.03.2008 | బి.వెంకటేశం, మీర్‌పేట, హైదరాబాద్ | రు. 500.00 |
| 6 | 00.03.2008 | చలసాని పద్మావతి, కృష్ణాజిల్లా | రు. 500.00 |
| 7 | 00.03.2008 | ఎ. సురేష్‌బాబు, సీతమ్మధార, విశాఖపట్నం | రు. 1000.00 |
| 8 | 00.03.2008 | కర్నాటి వెంకటరెడ్డి, మిర్యాలగూడ, నల్గొండ. | రు. 1000.00 |
| 9 | 00.03.2008 | టి.కామేశ్వరావ్, విజయనగరం | రు. 500.00 (2వ విడత) |
| 10 | 00.03.2008 | బి.శ్రీనివాస రావ్, శ్రీకాకుళం | రు 500.00 |
| | | **మొత్తం** | **రు. 7000.00** |

## ఉత్తర ప్రత్యుత్తరాలకు

మా అడ్రస్సు- ఎడిటర్, మెహెర్‌బాబా, యాప్రాల్, ప్లాట్ నెం.32, జె.జె. నగర్‌కాలనీ , సికింద్రాబాద్-500 087 040-27860079, 99595-53218

## హెల్ప్‌లైన్

మెహెర్‌బాబా పత్రిక పోస్టల్ బట్వాడాకు సంబందించి మీరు ఎటువంటి ఫిర్యాదులనైనా అందించాలంటే ఎడిటర్, మెహెర్‌బాబా పత్రిక ఫోన్ నెం.040-27860079, 99595-53218 తో పాటు హైదరాబాద్‌లోని ఈ క్రింది ఫోన్ నెంబర్‌లలో ఎవరినైనా కూడా సంప్రదించగలరు. **శ్రీ యన్. మహేశ్వర్‌రావు -040- 27964050, 9441218841, శ్రీ కె.యస్. ఓం ప్రకాశ్-94403-65640**





## ప్రభుస్తుతి

### ప్రభుస్తుతి

ఓ పర్వర్దిగార్,
సర్వపోషకా! సర్వ రక్షకా
నీవు ఆదియును
అంతమును లేని వాడవు,
అద్వయుడవు,
నిరుపమానుడవు,
నీ ప్రమాణమెవ్వరును
ఎరుంగనేరరు
నీవు వర్ణము,
నామము,
రూపము,
గుణములు లేని వావు.
గంభీరుడవు,
గుణములు లేని వాడవు,
నీవు అపరిమితుడవు,
గంభీరుడవు,
ఊహాతీతుడవు,
భావనాతీతుడవు,
శాశ్వతుడవు
నాశము లేనివాడవు.
నీవు అవిభాజ్యుడవు,
దివ్యచక్షువులతో గాని
నిన్నెవరును చూడజాలరు
నీవు ఎల్లప్పుడు నుంటివి,
నీవు ఎల్లప్పుడు నున్నావు
నీవు ఎల్లప్పుడు నుందువు
నీవు అంతట గలవు,
నీవు అన్నింట నున్నావు
మరి నీవు అంతటికి
అన్నింటికి
ఆవలనుందువు.
నీవు ఆకాశమును గలవు
పాతాళమున గలవు
నీవు వ్యక్తుడవు
అవ్యక్తుడవు,
అన్ని భూమికలందున్నావు,
అన్ని భూమికల కతీతుడవు.
నీవు మూడులోకములలోనున్నానవు
ముల్లోకాల కావలగూడ నున్నావు.
నీవు అగోచరుడవు,
స్వతంత్రుడవు.
నీవు సృష్టికర్తవు,
ప్రభువులకు ప్రభుడవు,
అందరి మనస్సులను
హృదయలను
ఎరిగిన వాడవు,
నీవు సర్వశక్తిమంతుడవు,
సర్వవ్యాపివి,
నీవే అనంతజ్ఞానము,
అనంత శక్తియు,
అనంత ఆనందమును.
నీవు జ్ఞానసాగరుడవు,
సర్వజ్ఞుడవు,
అనంత జ్ఞానివి,
త్రికాల వేదివి,
జ్ఞానమే నీవు,
నీవు సర్వదయాళుడవు,
నిత్య శుభంకరుడవు,
నీవు ఆత్మలకెల్ల నాత్మవు
అనంతగుణ విశిష్టుడవు,
నీవు సత్య,
జ్ఞాన
ఆనందముల
త్రిమూర్తివి,
నీవే సత్యమునకు
మూలము,
ప్రేమ మహాసాగరుడవు,
నీవు పురాణ పురుషుడవు,
సర్వోన్నతుడవు,
పరమేశ్వరుడవు,
నీవు పరుడవు,
పరాత్పరుడవు,
నీవు పరబ్రహ్మవు,
పరమాత్మవు, అల్లాహ్,
ఇలాహీ,
యజ్‌దాన్,
అహురామజ్ దా,
ప్రియతముడైన
భగవంతుడవు,
నీవు 'ఈజద్' అనబడు
ఏకైక పూజ్యుడవు.